# ఎల్లో సింగం
YELLOW SINGAM
డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి
సంపుటి: 1 | సంచిక: 246 | పేజీలు 15 | వెల 4/- | శనివారం 23 ఆగష్టు 2025





## అభివృద్ధికి వేగం పెంచే విజ్ఞప్తి!

సాస్కి కింద రూ.5,000 కోట్లు అదనంగా ఇవ్వాలని కేంద్రాన్ని కోరిన సీఎం చంద్రబాబు



- మూలధన ప్రాజెక్టులకు బూస్ట్ కోరిన సీఎం
- SPARSH పథకం నిధుల విడుదలపై జోరుగా విజ్ఞప్తి
- రూ.250 కోట్ల ప్రతిపాదనపై తక్షణ ఉత్తర్వులకై విజ్ఞప్తి
- రాష్ట్ర అభివృద్ధికి ఆలస్యం లేకుండా చర్యలు కోరారు
- పూర్వోదయ పథకం - ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప అవకాశం
- తూర్పు రాష్ట్రాల ప్రగతికి ఇది గేమ్ ఛేంజర్
- విధివిధానాల రూపకల్పన వేగవంతం చేయాలని కేంద్రాన్ని కోరిన సీఎం



కృష్ణా, గోదావరి వరద ప్రవాహాలపై


## అప్రమత్తంగా ఉండాలి

- ప్రవాహాలపై కంటిన్యూయస్ మానిటరింగ్
- ఎరువుల సరఫరా.. కొరతకు తావుండదు
- కాకినాడ గ్యాస్ లీక్.. వెంటనే అదుపులోకి
- సముద్రంలో పైప్ లీక్.. రాత్రి 1.30 గంటలలో గ్యాస్ సరఫరా నిలిపివేత
- ప్రాణ నష్టం లేకపోవడం శుభపరిణామం
- సమీప గ్రామాల్లో భద్రతా చర్యలకు సీఎం ఆదేశం
- ఢిల్లీ నుంచి టెలికాన్ఫరెన్స్‌లో అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

# చంద్రబాబు @ వరల్డ్ లీడర్స్ ఫోరం

### అమరావతి అభివృద్ధికు రోడ్‌మ్యాప్ - ప్రతి సవాల్ వెనక ఓ అవకాశం: సీఎం చంద్రబాబు

- ఏడాదిలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు - ఏపీకి బిగ్ లీడింగ్ అడ్వాంటేజ్
- ఐటీకి భవిష్యత్తు లేదు అన్నవారికి ఏపీ ఇచ్చిన కౌంటర్
- సంక్షేమం, సంపద - రెండూ కావాలంటే సమతుల్యం ముఖ్యం
- అమరావతిలో ప్రపంచ స్థాయి జీవనవాతావరణం
- గ్రీన్ ఎనర్జీకి రూ.10 లక్షల కోట్ల ప్రణాళిక
- సీఎం మాటలలో ధైర్యం - సమస్యలకే కాదు, అవకాశాలకూ సిద్ధం
- మోదీ నాయకత్వంపై నమ్మకం - అంతర్జాతీయ సమస్యలపై స్పష్టత
- ఎకనమిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో సీఎం చంద్రబాబు



ప్రపంచ నేతల ముందు తన స్పష్టమైన అభివృద్ధి దృక్పథాన్ని ప్రతిధ్వనింపజేస్తూ, "ప్రతి సవాలూ ఒక అవకాశమే..." అని ధైర్యంగా ఉద్ఘాటించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎకనమిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరం వేదికపై తెలుగు రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. సంక్షేమం మరియు సంపదను సమపాళ్లలో నడిపే పాలనే శాశ్వత అభివృద్ధికి మార్గమని స్పష్టంగా తెలియజేశారు. ఒక్క ఏడాదిలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఎలా రాబట్టామో వివరిస్తూ, ఐటీ, గ్రీన్ ఎనర్జీ, పరిశ్రమలు, లాజిస్టిక్స్ వేదికలతో రాష్ట్రాన్ని ఆర్థిక శక్తిగా మారుస్తానన్న ఆయన సంకల్పం యువతలో నూతన ఆశలు నింపింది. ఇది కేవలం మాటలు కాదు - విజయాలను విశ్వాసంగా మార్చే నాయకత్వ గుణానికీ, అంతర్జాతీయస్థాయిలో అభివృద్ధి బాటలో నడిపించే దృఢ సంకల్పానికీ జీవంత ఉదాహరణ.

# ఇకపై ప్రతిఏటా డిఎస్సీ!

- 16,347 పోస్టులతో రికార్డు డీఎస్సీ.. ఇక ప్రతీ ఏడాది నియామకాలు
- విద్యలో సమానత్వానికి ఇది నూతన శకం: మంత్రి లోకేష్
- గత 14నెలల్లో సమర్థవంతంగా సంస్కరణలు అమలుచేశాం
- ఫలితాలు రాబట్టే బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులదే!
- గ్రామాల్లో స్కూళ్ల దత్తత కోసం ప్రత్యేక వెబ్‌సైట్
- దేశంలోనే ఉత్తమ సెంట్రల్ లైబ్రరీ అమరావతిలోనే
- 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో సాంకేతిక లైబ్రరీ
- విశాఖలో రీజనల్ లైబ్రరీ, అన్ని జిల్లాలకు గ్రంథాలయాలు
- లైబ్రరీల డిజిటల్ నెట్‌వర్క్.. ఇంటిగ్రేటెడ్ సాఫ్ట్‌వేర్, ఫేషియల్ ట్రాకింగ్
- విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



## శిక్షణతో ఉన్నత నైపుణ్యం




- దేశానికి మార్గదర్శిగా 'నైపుణ్యం పోర్టల్'
- యువతకు సరికొత్త ఆశల హరివిల్లు!
- ఏటా 50వేల మంది యువతకు నైపుణ్య శిక్షణ
- 36+ రంగాల్లో 3,000+ జాబ్ కేటగిరీలు
- పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ తో నైపుణ్యం పోర్టల్ అనుసంధానం
- విద్య, నైపుణ్య శిక్షణలో విప్లవాత్మక మార్పులు
- నైపుణ్యాభివృద్ధి శాఖపై మంత్రి నారా లోకేష్ సమీక్ష
- పోర్టల్ డెమోను పరిశీలించిన మంత్రి

ఎల్లో సింగం ఆధ్వర్యంలో

## మత్తుకు దూరంగా... మనుషులకు మరింత దగ్గరగా!

- మత్తు పదార్థాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన


# చంద్రబాబు @ వరల్డ్ లీడర్స్ ఫోరం

### అమరావతి అభివృద్ధికు రోడ్‌మ్యాప్ - ప్రతి సవాల్ వెనక ఓ అవకాశం: సీఎం చంద్రబాబు




- ఏడాదిలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు - ఏపీకి బిగ్ లీడింగ్ అడ్వాంటేజ్
- ఐటీకి భవిష్యత్తు లేదు అన్నవారికి ఏపీ ఇచ్చిన కౌంటర్
- సంక్షేమం, సంపద - రెండూ కావాలంటే సమతుల్యం ముఖ్యం
- అమరావతిలో ప్రపంచ స్థాయి జీవనవాతావరణం
- గ్రీన్ ఎనర్జీకి రూ.10 లక్షల కోట్ల ప్రణాళిక
- సీఎం మాటలలో ధైర్యం - సమస్యలకే కాదు, అవకాశాలకూ సిద్ధం
- మోదీ నాయకత్వంపై నమ్మకం - అంతర్జాతీయ సమస్యలపై స్పష్టత

**ఢిల్లీ, ఆగస్టు 22(ఎల్లో సింగం):** మనకు ఎదురయ్యే ప్రతి సవాల్ వెనుక ఒక అవకాశం దాగి ఉంటుందని, అటువంటి అవకాశాలను వినియోగించుకునే ధైర్యమే రాష్ట్రాలను అభివృద్ధి పథంలోకి నడిపిస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఢిల్లీలో జరిగిన 'ఎకనమిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరం' సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, దేశానికి, రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతుల్యతగా నడిపే దిశలో తాను తీసుకున్న నిర్ణయాలను వివరించారు.

పీఎం మోదీ ప్రస్తుత ఆర్థిక సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటున్నారని అభిప్రాయపడ్డ చంద్రబాబు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన టారిఫ్‌ల వల్ల ఏర్పడిన ఒత్తిడులను ఎలా సమర్థంగా అధిగమించాలో దేశానికి దారిదీపంగా మారేలా సూచనలు చేశారు. "ప్రపంచంలో ఏ దేశమైనా సంక్షేమం లేకుండా ముందుకెళ్లలేరు. అయితే, సంక్షేమం కూడా సంపద సృష్టించగలిగినవారే అమలు చేయగలరు. అప్పులు తెచ్చి పథకాలు నడపలేం. అదే విధంగా సంపదను పెంచుతూ ప్రజలను పేదరికంలో ఉంచడమూ సమర్థవంతం కాదు," అని ఆయన స్పష్టం చేశారు.

1991లో మొదలైన ఆర్థిక సంస్కరణలు, తాను 1995లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో రెండో తరం సంస్కరణలుగా అమలయ్యాయని పేర్కొన్నారు. హైదరాబాదులో ఐటీ రంగాన్ని ప్రవేశపెట్టి, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలను ఆకర్షించిన ఘనతను గుర్తు చేశారు. ఐటీకి భవిష్యత్తే లేదని విమర్శలు ఎదురైనా తన దృఢ సంకల్పంతోనే తెలుగువారిని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందే స్థాయికి తీసుకెళ్లినట్టు వివరించారు.

గత ఏడాదిలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడమే తమ పాలన ఫలితమని చంద్రబాబు తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో టీసీఎస్, గూగుల్, బీపీసీఎల్, లక్ష్మీ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీకి రావడానికి ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు. గ్రీన్ ఎనర్జీలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే అభ్యర్థికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఉందని, దీనిపై సందేహాలు తగవని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా అనేది ఎన్నికల సంఘాల పరిధిలోని ప్రక్రియగా అభివర్ణిస్తూ, ఇందులో రాజకీయ కుట్రలు అనవసరమని అన్నారు.

అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అత్యుత్తమ జీవనయోగ్య నగరంగా తీర్చిదిద్దే పనిలో ఉన్నామని పేర్కొన్నారు. డిస్టింక్ట్ కూలింగ్ సిస్టమ్ లాంటి సాంకేతికతను ప్రవేశపెట్టడం ద్వారా, ఎయిర్ కండిషనర్ల అవసరం లేకుండానే జీవించదగ్గ మార్గాలను రూపొందిస్తున్నామని చెప్పారు. సైబరాబాద్, అమరావతిలు భారతదేశపు ఉత్తమ నగరాలుగా పోటీపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ ప్రసంగం మొత్తం విధాన పరంగా దృఢంగా నిలబడి, సంస్కరణలు – సంక్షేమం – అభివృద్ధి మధ్య సమతుల్యత చూపిస్తూ, ప్రపంచానికి భారతదేశం, ఆంధ్రప్రదేశ్ ఏమిటో వివరిస్తూ సాగింది. ప్రపంచ వేదికపై చంద్రబాబు చెప్పిన మాటలు యువత, పారిశ్రామికవేత్తలు, పాలకవర్గాలు అంతటినీ ప్రభావితం చేశాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# యూరియా దుర్వినియోగంపై కఠిన చర్యలు

### - రైతులకు మాత్రమే వినియోగించండి: మంత్రి అచ్చెంనాయుడు




- యూరియా నిల్వలపై నిఘా, రబీ కోసం ముందస్తు కొనుగోళ్లు వద్దు
- పంపిణీ నిష్పత్తి 70:30గా మారుస్తాం - మార్క్‌ఫెడ్‌కు ప్రాధాన్యం
- వ్యవసాయ శాఖ, పోలీసు, రెవెన్యూ సంయుక్త తనిఖీలు
- రైతుల్లో భరోసా పెంచండి.. రోజు వారీ సమీక్షలు జరపండి
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు

**అమరావతి, ఆగస్టు 22(ఎల్లో సింగం):** రైతులకు అవసరమైన యూరియా ఎరువులను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అందించడంలో జాప్యం, దుర్వినియోగంపై వ్యవసాయ శాఖ సీరియస్ అయింది. వ్యవసాయేతర పరిశ్రమల అవసరాలకు యూరియాను వాడితే కేసులు నమోదు చేయాలని, గట్టి నిఘా ఏర్పాటు చేయాలని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు అధికారులను ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా యూరియా సరఫరా, వినియోగంపై సమీక్షించేందుకు మంత్రి అచ్చెంనాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి, డీజీపీ, ముఖ్యమంత్రి కార్యాలయ అదనపు కార్యదర్శి రాజమౌళి, వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావుతో పాటు జిల్లాల కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, మార్క్‌ఫెడ్, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

**యూరియా నిల్వలు చేయొద్దు.. రైతులకు మంత్రి సూచన**

రైతులు యూరియాను తక్షణ అవసరాలకే వినియోగించాలే తప్ప, రబీ సీజన్ కోసం ముందుగానే కొనుగోళ్లు చేసి నిల్వ చేయొద్దని మంత్రి హెచ్చరించారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత అవసరమని, ప్రభుత్వ పరంగా రవాణా ఖర్చును భరిస్తామని పేర్కొన్నారు.

**50:50 నిష్పతిని 70:30కి మార్చాలి**

ప్రస్తుతం మార్క్‌ఫెడ్ మరియు ప్రైవేట్ వ్యాపారుల మధ్య 50:50 నిష్పతిలో ఉన్న పంపిణీని 70:30కి మార్చాలని, గ్రామ సచివాలయాల పరిధిలోని రైతు సేవా కేంద్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు.

**దుర్వినియోగంపై చట్టపరమైన చర్యలు తప్పవు**

రైతులకు అందాల్సిన యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లిస్తే, క్లాస్ 25 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ, పరిశ్రమల శాఖలతో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహించాలన్నారు.

**రాష్ట్ర స్థాయిలో యూరియా సరఫరా పరిస్థితి**

ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌కు 6.22 లక్షల మెట్రిక్ టన్నుల, రబీ సీజన్‌కు 9.38 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం కేటాయించింది. రైతులు అనవసరంగా భయపడవద్దని, నిల్వలు చేయాల్సిన అవసరం లేదని ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్ వెల్లడించారు.

**వెల్లడి (E-KYC) మినహాయింపు దుర్వినియోగం**

2018 నుంచి పోస్ మెషిన్ ద్వారా వేలిముద్ర తప్పనిసరిని తొలగించడం వల్ల కొందరు దుర్వినియోగం చేస్తున్నారని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయేతర వినియోగంపై కేంద్రం అభ్యంతరం తెలిపిందని, రాష్ట్రం మరింత బాధ్యతగా వ్యవహరించాలని కేంద్రం సూచించిందని అధికారుల వాఖ్యనము.

**సమన్వయంతో వ్యవస్థను పటిష్టం చేయండి**

సభ ముగింపులో మంత్రి అచ్చెంనాయుడు మాట్లాడుతూ రైతుల్లో భరోసా పెంచేందుకు అధికారులు ప్రతి రోజూ సమీక్షలు నిర్వహించాలని, పత్రికల ద్వారా వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. రైతుల కోసం నిఘా, సరఫరా, పారదర్శకత ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని స్పష్టం చేశారు.

# అభివృద్ధికి వేగం పెంచే విజ్ఞప్తి!

## - సాస్కి కింద రూ.5,000 కోట్లు అదనంగా ఇవ్వాలని కేంద్రాన్ని కోరిన సీఎం చంద్రబాబు

- మూలధన ప్రాజెక్టులకు బూస్ట్ కోరిన సీఎం
- SPARSH పథకం నిధుల విడుదలపై జోరుగా విజ్ఞప్తి
- రూ.250 కోట్ల ప్రతిపాదనపై తక్షణ ఉత్తర్వులకై విజ్ఞప్తి
- రాష్ట్ర అభివృద్ధికి ఆలస్యం లేకుండా చర్యలు కోరారు
- పూర్వోదయ పథకం - ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప అవకాశం
- తూర్పు రాష్ట్రాల ప్రగతికి ఇది గేమ్ ఛేంజర్
- విధివిధానాల రూపకల్పన వేగవంతం చేయాలని కేంద్రాన్ని కోరిన సీఎం



**ఢిల్లీ, ఆగస్ట్ 22(ఎల్లో సింగం) :**
ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రాష్ట్రంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటివరకు ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయం (SASCI-Special Assistance to States for Capital Investment) పథకం కింద రూ. 2,010 కోట్లు లభించాయని తెలిపారు.
రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం అదనంగా రూ. 5,000 కోట్లు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగిల్ నోడల్ ఏజెన్సీ (SNA Sparsh) ప్రోత్సాహక పథకం మార్గదర్శకాల ప్రకారం రూ. 250 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై తగు ఉత్తర్వులు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తూర్పు ప్రాంత రాష్ట్రాల సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం ప్రకటించిన పూర్వోదయ పథకాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి...ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం పొందగలదని తెలిపారు. దీని విధివిధానాలు రూపొందించి త్వరగా ఈ పథకాన్ని అమల్లో తేవాలని ముఖ్యమంత్రి కోరారు.

## కృష్ణా, గోదావరి వరద ప్రవాహాలపై

# అప్రమత్తంగా ఉండాలి!

- ప్రవాహాలపై కంటిన్యూయస్ మానిటరింగ్
- ఎరువుల సరఫరా.. కొరతకు తావుండదు
- కాకినాడ గ్యాస్ లీక్.. వెంటనే అదుపులోకి
- సముద్రంలో పైప్ లీక్.. ఉ॥1.30 గంటలలో గ్యాస్ సరఫరా నిలిపివేత
- ప్రాణ నష్టం లేకపోవడం శుభపరిణామం
- సమీప గ్రామాల్లో భద్రతా చర్యలకు సీఎం ఆదేశం
- ఢిల్లీ నుంచి టెలికాన్ఫరెన్స్‌లో అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, ఆగస్టు 22(ఎల్లో సింగం):**
గోదావరి, కృష్ణా నదులకు ఎగువ నుంచి వస్తున్న భారీ ప్రవాహాలు, వరదల పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఢిల్లీ నుంచి సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలతో పాటు ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా తాజా పరిస్థితులపై సీఎం ఆరా తీశారు. రెండు నదులకు వస్తున్న వరద ప్రవాహాలు, పలు ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు, నివాస సముదాయాలకు సంబంధించి అధికారులు సీఎంకు వివరించారు. కృష్ణా నదికి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో శ్రీశైలం నుంచి 5.20 లక్షలు, నాగార్జున సాగర్ నుంచి 4.32 లక్షలు, పులిచింత నుంచి 4.07 లక్షలు, ప్రకాశం బ్యారేజ్ నుంచి 4.53 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. గోదావరి నదిలోనూ భారీగానే వరద ప్రవాహాలు వస్తున్నాయని ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి 13,42,307 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతోందని సీఎంకు వివరించారు. గోదావరి వరదల కారణంగా పరివాహక ప్రాంతంలోని లంక గ్రామాలు, పోలవరం ముంపు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని అధికారులు వివరించారు. ఈ ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అధికారం యంత్రాంగం సమస్య వచ్చిన తరువాత స్పందించటం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందుగానే సన్నద్ధతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. వరదలు, భారీ వర్షాలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లకు నిరంతరం ఖచ్చితమైన సమాచారం ఇచ్చి...తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా చూడాలని చెప్పారు.

### ఎరువుల కొరత లేకుండా చర్యలు

రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం సమీక్ష చేశారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని సీఎం సూచించారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా...రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం ధరియాల తిప్ప సమీపంలో సముద్రంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ ఘటన పైనా సీఎం అధికారులతో మాట్లాడారు. రాత్రి 1.30 గంటకు గ్యాస్ లీక్ తో మంటలు భారీగా ఎగిసి పడ్డాయని గంటన్నర వ్యవధిలోనే గ్యాస్ సరఫరా నిలిపివేసి లీక్ ను అరికట్టారని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. లీక్ అయిన పైప్ ను మొత్తం తనిఖీ చేసి సమీప గ్రామాల ప్రజలు ఆందోళనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# ఇకపై ప్రతిఏటా డిఎస్సీ!

- 16,347 పోస్టులతో రికార్డు డిఎస్సీ.. ఇక ప్రతీ ఏడాది నియామకాలు
- విద్యలో సమానత్వానికి ఇది నూతన శకం: మంత్రి లోకేష్
- గత 14నెలల్లో సమర్థవంతంగా సంస్కరణలు అమలుచేశాం
- ఫలితాలు రాబట్టే బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులదే!
- గ్రామాల్లో స్కూళ్ల దత్తత కోసం ప్రత్యేక వెబ్‌సైట్
- దేశంలోనే ఉత్తమ సెంట్రల్ లైబ్రరీ అమరావతిలోనే
- 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో సాంకేతిక లైబ్రరీ
- విశాఖలో రీజనల్ లైబ్రరీ, అన్ని జిల్లాలకు గ్రంథాలయాలు
- లైబ్రరీల డిజిటల్ నెట్‌వర్క్.. ఇంటిగ్రేటెడ్ సాఫ్ట్‌వేర్, ఫేషియల్ ట్రాకింగ్
- విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



**అమరావతి, ఆగష్టు 22(ఎల్లో సింగం):** రాష్ట్రచరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించి, విజయవంతంగా నిర్వహించాం. ఇకపై ప్రతిఏటా డిఎస్సీ ప్రకటించి ఖాళీలను భర్తీచేయనున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖపై రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనవసరమైన శిక్షణా కార్యక్రమాలతో ఉపాధ్యాయుల విలువైన సమయాన్ని వృధా చేయవద్దు. ప్రభుత్వ విద్యలో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలుచేశాం, సంస్కరణల అంతిమ లక్ష్యం అభ్యసన ఫలితాలే. మెరుగైన ఫలితాలపై దృష్టిసారించాల్సిన బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులపై ఉంది. అసర్ నివేదిక ప్రకారం ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) ప్రోగ్రామ్ అమలులో జాతీయస్థాయిలో రాష్ట్రం 14వస్థానంలో ఉంది, ఈ పరిస్థితిలో మార్పు రావాలి. మెరుగైన ర్యాంక్ సాధించేందుకు నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలి. దేశంలోనే మొట్ట మొదటి సారిగా ప్రతి బిడ్డకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ఒక హక్కుగా ఇవ్వబోతున్నాం. ఉపాధ్యాయుల సహకారంతో మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతి బిడ్డకి గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ అందించడమే లక్ష్యంగా పనిచేద్దాం అని మంత్రి అన్నారు.

**తల్లికి వందనం చివరి దశ నిధుల విడుదల**

తల్లికి వందనం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుచేశాం, చివరి విడతగా పెండింగ్ దరఖాస్తులను ఆమోదిస్తూ రూ. 325కోట్లు విడుదల చేశాం. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా 2024-2025 ఫీజు రీఎంబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో కొత్తగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలకు దాతల సహకారంతో భూసేకరణకు చర్యలు తీసుకోవాలి. తమిళనాడు, పంజాబ్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో అమలుచేస్తున్న విజయవంతమైన విధానాలను అధ్యయనం చేసి, ఉత్తమమైన ప్రీస్కూల్ పాలసీని సిద్ధంచేయండి. నిర్ణీత క్యాలండర్ ప్రకారం మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో సైన్స్ & స్పోర్ట్స్ ఫేర్ లు నిర్వహించాలి. ఇందుకోసం శాప్ సహకారం తీసుకోండి. రాజ్యాంగ దినోత్సవం నాడు అసెంబ్లీ లో విద్యార్థులచే ప్రత్యేక సమావేశం నిర్వహించడానికి స్పీకర్ గారి అనుమతితో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుండి విద్యార్థులను ఎంపిక చెయ్యాలని ఆదేశించారు.

**మౌలిక సదుపాయాలకు దాతల సహకారం**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో కీలకమైన మౌలిక సదుపాయాల (Critical infrastructure) అభివృద్ధికి దేశ, విదేశాల్లో స్థిరపడిన ప్రముఖులు, దాతల సహకారం తీసుకోవాలి. ఆసక్తిగల తమ గ్రామాల్లోని స్కూళ్లను దత్తత తీసుకునేలా ఆయా స్కూళ్లకు అవసరమైన మౌలికసదుపాయాలతో ప్రత్యేకమైన వెబ్ సైట్ రూపొందించాలి. జాతీయస్థాయిలో పేరెన్నికగన్న కార్పొరేట్ సంస్థల సహకారాన్ని కూడా తీసుకోవాలి. రాష్ట్రంలోని అనంతపురం, నెల్లూరు, ఏలూరు, కడప చిత్తూరులలో ఆధునీకరించిన సైన్స్ సెంటర్లను త్వరగా ప్రారంభించి, విద్యార్థులకు ఉపయోగకరంగా తీర్చిదిద్దండి. రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన 125 ఆటిజం సెంటర్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి, ఏడాదిలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలి.

**దేశంలోనే అత్యుత్తమంగా సెంట్రల్ లైబ్రరీ**

దేశంలోనే అత్యుత్తమ మోడల్ తో అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణాన్ని చేపట్టాలి. 2లక్షల చదరపు అడుగుల్లో డిజైన్ చేస్తున్న ఈ లైబ్రరీ నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోండి. విశాఖపట్నం జగదాంబ సెంట్రల్ లో ప్రతిపాదించిన రీజనల్ లైబ్రరీని 50వేల అడుగుల్లో నిర్మించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిందిగా మంత్రి లోకేష్ ఆదేశించారు. రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీల బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ చర్చించారు. పబ్లిక్ లైబ్రరీల్లో నిర్ణీత సమయాలను ఖచ్చితంగా అమలుచేసేలా సిబ్బందికి ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలుచేయండి. ఉమ్మడిజిల్లా కేంద్రాల్లో ప్రస్తుతం 13మాత్రమే జిల్లా గ్రంథాలయాలు ఉన్నాయి. వాటితో పాటు కొత్తగా ఏర్పాటైన జిల్లా కేంద్రాల్లో కూడా జిల్లా గ్రంథాలయాలు ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ గ్రంథాలయాలను అనుసంధానిస్తూ ఇంటిగ్రేటెడ్ కామన్ సాఫ్ట్ వేర్, వెబ్ సైట్ రూపొందించాలి. అందులో పెండింగ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, బుక్ యాక్సెస్, లైబ్రరీ మేనేజ్ మెంట్ వివరాలను అందుబాటులో ఉంచాలి.

**సెస్సు నిధులతో లైబ్రరీల అభివృద్ధి**


స్థానిక సంస్థలనుంచి సుమారు రూ.213 కోట్ల రూపాయల మేర సెస్సు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. వాటిని రాబట్టి లైబ్రరీలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ లైబ్రరీల్లో విజ్ఞానవంతమైన కమ్యూనిటీ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలి. నేషనల్ మిషన్ ఫర్ లైబ్రరీ నుంచి రాష్ట్రానికి మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకోవాలి. ఇందులో రాజమండ్రి గ్రంథాలయానికి రూ.87లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ ఏడాది ప్రభుత్వ లైబ్రరీల్లోని పుస్తకాలతో ప్రిపేరైన 350మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు లభించాయి. లైబ్రరీల వల్ల కలిగే ప్రయోజనాలపై పెద్దఎత్తున క్యాంపెయిన్ నిర్వహించాలి. పోటీపరీక్షలకు అవసరమైన అన్నిరకాల పుస్తకాలు లైబ్రరీల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ కృతికా శుక్లా, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు, విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండి సిఎన్ దీవెన్ రెడ్డి, పబ్లిక్ లైబ్రరీస్ డైరక్టర్ కృష్ణమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణతో ఉన్నత నైపుణ్యం

- దేశానికి మార్గదర్శిగా 'నైపుణ్యం పోర్టల్'
- యువతకు సరికొత్త ఆశల హరివిల్లు!
- ఏటా 50వేల మంది యువతకు నైపుణ్య శిక్షణ
- 36+ రంగాల్లో 3,000+ జాబ్ కేటగిరీలు
- పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో నైపుణ్యం పోర్టల్ అనుసంధానం
- విద్య, నైపుణ్య శిక్షణలో విప్లవాత్మక మార్పులు
- నైపుణ్యాభివృద్ధి శాఖపై మంత్రి నారా లోకేష్ సమీక్ష
- పోర్టల్ డెమోను పరిశీలించిన మంత్రి

**ఉండవల్లి, ఆగష్టు 22(ఎల్లో సింగం) :** ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న నైపుణ్యం పోర్టల్ ను దేశానికే రోల్ మోడల్ గా నిలిచేలా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్య విభాగం అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నైపుణ్యం పోర్టల్ ను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. సెప్టెంబర్‌లో నైపుణ్యం పోర్టల్ ప్రారంభానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో నైపుణ్యం పోర్టల్‌ను అనుసంధానించాలని సూచించారు. నైపుణ్యం పోర్టల్ డెమోను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పోర్టల్ ను అభివృద్ధి చేయలేదని, రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలతో పాటు న్యాక్, సీడాప్‌ను పోర్టల్‌తో అనుసంధానించనున్నట్లు అధికారులు వివరించారు. ఏడాదికి 50వేల మంది యువతకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్ లో ఎన్ రోల్ చేసినట్లు వివరించారు. పరిశ్రమ అవసరాలకు తగ్గట్లుగా యువతను సన్నద్ధం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఇదే సమావేశంలో ఇంటర్ విద్యకు సంబంధించిన పలు అంశాల పై చర్చించారు. దృష్టి లోపం గల విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరు చేసారు. వారికి మరిన్ని సదుపాయాలు కల్పించాలని మంత్రి ఆదేశించారు. అక్షర ఆంధ్రలో భాగంగా 16 లక్షల మందిని గుర్తించామని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వారందరికీ వయోజన విద్యా శిక్షణ తక్షణమే ప్రారంభించాలని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు, ఏపీఎస్ఎస్ డీసీ అసోసియేట్ డైరెక్టర్ కుమార పురుషోత్తం, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.





# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

- ప్రజల కోసం పోరాడిన నేత ఇకలేరు
- విలువలకు రాజీ పడని నాయకుడిగా చిరస్మరణీయుడైపోయారు
- కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన చంద్రబాబు

**అమరావతి, ఆగష్టు 22(ఎల్లో సింగం):**

కమ్యూనిస్టు ఉద్యమానికి చిరపరిచితమై, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పని చేసిన సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ప్రజల కోసం ఆలోచిస్తూ, పని చేసిన నేత ఇక లేరు అనడం నమ్మలేకపోతున్నాను," అంటూ సోషల్ మీడియా వేదికగా సానుభూతి వ్యక్తం చేశారు. సమకాలీన రాజకీయాల్లో సుధాకర్ రెడ్డితో కలిసి పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్న చంద్రబాబు.. విలువలకు రాజీ పడని నేతగా ఆయన సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఉన్నప్పటికీ, సాధారణ కార్యకర్త స్థాయిలో ప్రజల మధ్యన పనిచేయడం ఆయన గొప్పతనమని తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# దేవాలయాలపై వైసీపీ విషప్రచారం తగదు

## - దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆగ్రహం

- హిందూ మతంపై దాడులు రాజకీయ కుట్రే
- చంద్రబాబు పాలనలో ఆలయాలకు గౌరవం, అభివృద్ధి
- 11 సీట్లకే పరిమితమైన వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదు
- దెయ్యాలు వేదాలు చదివినట్టు వైసీపీ నేతల వ్యాఖ్యలు
- వైసీపీ దుర్మార్గాలను ప్రజలు గుర్తించాలి

**అమరావతి, ఆగష్టు 22(ఎల్లో సింగం):**

రాష్ట్రంలో హిందూ ధర్మం, ఆచారాలు, భగవంతుడిని రాజకీయ ఉచ్చులోకి లాగే ప్రతిపక్షం ఉండటం బాధాకరమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో మాట్లాడిన మంత్రి.. ఆలయాలపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను, ఆ పార్టీ నేతల విమర్శలను తీవ్రంగా ఖండిరచారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి, గత ప్రభుత్వ దుర్మార్గపు పాలన నుంచి రాష్ట్రాన్ని, ప్రజలను కాపాడుతూ, దేవాలయాలను పవిత్రంగా తీర్చిదిద్దేందుకు సంకల్పించారన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో పాలన ప్రారంభించిన చంద్రబాబు, అన్ని మతాలను గౌరవిస్తారని పేర్కొన్నారు. అయితే, ప్రతిపక్ష హెూదా కూడా లేని వైసీపీ, దాని నాయకులు, హిందూ మతంపై విశ్వాసం లేని వ్యక్తులు రాజకీయ కుటిల క్రీడలో భాగంగా హిందువుల మనోభావాలను గాయపరుస్తూ దేవాలయాలపై విషప్రచారం చేయడం బాధాకరమన్నారు. కూటమి ప్రభుత్వం హిందువులు ఆరాధించే దేవాలయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపింది. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ, ఆధ్యాత్మికతను పెంపొందించే కార్యక్రమాలను చేపట్టింది. గత ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా తమ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే దేవాలయాల ప్రక్షాళనకు అనేక కార్యక్రమాలు చేపట్టింది. చంద్రబాబు చిత్తశుద్ధిని, కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తించిన రాష్ట్ర ప్రజలు ప్రశంసలు కురిపిస్తుంటే.. వైసీపీ ద్వేషపూరిత ధోరణితో దేవాలయాలపై, పాలకమండళ్లపై నిరంతరం విమర్శలు చేస్తోంది. తిరుమలపై వైసీపీ నాయకులు చేస్తున్న విషప్రచారానికి దేవుడు క్షమించడు. జరగని విషయాలను జరిగినట్లు అనుకూల మీడియాలో ప్రచారం చేస్తే ప్రజలు నమ్ముతారనే పిచ్చి భ్రమలో వైసీపీ ఉందని మంత్రి ఆనం ధ్వజమెత్తారు.



దేవుడిపై ఇటువంటి తప్పుడు విధానాలు సరికాదని, 40 ఏళ్ల తన రాజకీయ చరిత్రలో ఇంత దిగజారుడు ప్రతిపక్షాన్ని ఎన్నడూ చూడలేదని మంత్రి ఆనం విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడిని అపవిత్రం చేసేలా, ఆధ్యాత్మిక సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీసేలా చేస్తూ జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడని ఆరోపించారు. జగన్‌ను తట్టుకోలేక ప్రజలు 11 సీట్లు మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు. ప్రతిపక్ష హెూదా లేకపోవడంతో అసెంబ్లీకి రాకుండా తప్పించుకున్న ఏకైక నాయకుడు జగన్ అని అన్నారు. వైసీపీ తరపున గెలిచిన 11 మంది శాసనసభ్యుల్లో సగం మంది సెంట్రల్ జైళ్లలో ఉన్నారని, ఇది వైసీపీ గత పాపాలకు నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ప్రతిపక్షం లేని శాసనసభను ఎన్నడూ చూడలేదని, వైసీపీ నడిపిన లిక్కర్ స్కాం దేశంలోనే అతిపెద్ద కుంభకోణమని, భూదోపిడీ విషయాలు కూడా బయటకు వస్తున్నాయని ఆయన వెల్లడిరచారు. పులివెందులలో జగన్‌ను ప్రజలు తిరస్కరించారని, తమకు ఎందుకు ఇటువంటి తీర్పు వచ్చిందో ఆలోచించకుండా తిరిగి ప్రజలపైనే నిందలు వేస్తున్నాడని జగన్‌పై విమర్శలు గుప్పించారు. వైసీపీ దుర్మార్గాలు, అవినీతి, దోపిడీల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి జగన్ డైవర్షన్ పాలిటిక్స్ ఎంచుకున్నాడని ఆరోపించారు.

కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన 95% హామీలను నెరవేర్చింది. హిందూ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేశాం. అర్చకుల వేతనం రూ.10,000 నుంచి 15,000కి పెంచాం. రూ.66 కోట్లతో 5,211 మంది అర్చకులకు ధూప, దీప, నైవేద్యాల కోసం ఇచ్చే మొత్తాన్ని రూ.5,000 నుంచి 10,000కు పెంచాం. వేద విద్య చదివిన 599 మంది నిరుద్యోగులకు నెలకు రూ.3,000 భృతి ఇస్తున్నాం. దేవాలయ ఆగమ సంప్రదాయాల్లో అధికారుల జోక్యం లేకుండా ఉత్తర్వులు జారీ చేశాం. నాయీ బ్రాహ్మణులకు ట్రస్టు బోర్డులలో సభ్యత్వం కల్పించే చట్టం తీసుకొచ్చాం. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు కనీసం రూ.25,000 వేతనం ఉండేలా చర్యలు తీసుకున్నాం. గత ప్రభుత్వం దేవదాయ శాఖలో ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదు. కానీ కూటమి ప్రభుత్వం 500కు పైగా ఖాళీలను భర్తీ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వెనుకబడిన జిల్లాల్లో శిథిలమైన 377 దేవాలయాలను రూ.777 కోట్లతో పునర్నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. 206 ఆలయాల పునర్నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైంది. మిగిలిన వాటికి టెండర్లు పిలిచాం. గత ప్రభుత్వం ఒక్క ఆలయాన్ని కూడా పట్టించుకోలేదని మంత్రి ఆనం దుయ్యబట్టారు.

కూటమి ప్రభుత్వం భక్తుల విశ్వాసాన్ని గౌరవిస్తూ, తిరుమలను ఆదర్శ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలబెట్టడానికి, టీడీపీ పవిత్రతను కాపాడడానికి నిరంతరం కృషి చేస్తోంది. ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ, వైసీపీ గతంలో చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వంపై రుద్దాలని చూస్తోందని ఆయన విమర్శించారు. టీటీడీ మాజీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి నాస్తికుడని అందరికీ తెలుసని, టీటీడీని రాజకీయ అడ్డాగా మార్చి దోపిడీ చేసినవాడు ఇప్పుడు పవిత్రత గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు చదివినట్లు ఉంది. లడ్డు కల్తీ ఎక్కడి నుంచి మొదల్కైందో ప్రజలకు తెలుసని, స్వామివారి సొమ్మును సత్రాలు కట్టే నెపంతో కరుణాకర్‌రెడ్డి దోచుకున్నాడు. దేవుడిని సైతం వదలకుండా వైసీపీ నేతలు దోచుకున్నారని అందుకే 11 సీట్లు వచ్చాయి. అయినా బుద్ధి రాలేదు. హిందూ దేవాలయాలపై విషప్రచారంతో ప్రజలను గందరగోళానికి గురి చేస్తోంది. వైసీపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి. కరుణాకర్ రెడ్డి వంటి నాస్తికులకు బుద్ధి చెప్పాలి. వైసీపీ పాలనలో విధ్వంసానికి గురైన దేవాదాయ శాఖను చంద్రబాబు దీర్ఘదృష్టితో తిరిగి గాడిలో పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోంది. సుపరిపాలన అందిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోంది. దేవుడి ఆశీస్సులు, ప్రజల మద్దతుతో వైసీపీ దుర్మార్గాలను ఎదుర్కొంటామని మంత్రి ఆనం స్పష్టం చేశారు.

## ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# మత్తుకు దూరంగా... మనుషులకు మరింత దగ్గరగా!

## - మత్తు పదార్థాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన



**మంగళగిరి, ఆగష్టు 22(ఎల్లో సింగం):**

యువత మత్తు వ్యసనానికి బానిస కాకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలని దృఢ సంకల్పంతో ఎల్లో సింగం ఆధ్వర్యంలో "ప్రజానాడి" రూపంలో యువత ఎదుగుదల లక్ష్యంగా డ్రగ్స్ మరియు మానవ సంబంధాలపై శ్రీ నందమూరి తారక రామారావు – జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీవేమన జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల పెదకాకానిలో శుక్రవారం విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పటుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు వ్యసనం బారీన పడకుండా మానవ సంబంధాలపై స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమంలో 'ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిక్సూచి' అని మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తు వ్యసనంలో చిక్కుకుంటే వారి వ్యక్తిగత, సామాజిక ప్రగతికి పెద్ద ముప్పు అని హెచ్చరించారు. అందువల్ల యువత మత్తుకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాలపై కేంద్రీకరించాలని సూచించారు. అంతేకాకుండా, మానవ సంబంధాల పట్ల అవగాహన పెంపొందించడమూ ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా నిలిచింది. "ప్రజానాడి" మంచి మానవ సంబంధాలు జీవితాన్ని సంతోషకరంగా, విజయవంతంగా తీర్చిదిద్దడంలో ఎంత కీలకమో వివరించారు. యువతలో బలమైన సంబంధాలు, అవగాహన కలిగితేనే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్లో సింగం ఛైర్మన్ వి.సూర్య చౌదరీ, డైరెక్టర్ నవీన్, కెమెరా మ్యాన్ సౌరభ్ కూమార్, ఎస్ కే రాజు

# శ్రీకృష్ణుని బోధనలు ఆచరణీయం

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**సోమందేపల్లి/పెనుకొండ : ఎల్లోసింగం ప్రతినిధి**

భగవద్గీత అంటే కేవలం మతపరమైన గ్రంథమే కాదని, సమాజాన్ని సన్మార్గంలో నడిపే దిక్సూచి అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శ్రీకృష్ణుని బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని, ఆచరణీయమని వెల్లడించారు. సోమందేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ బీకే. పార్థసారథితో కలిసి మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, మహా విష్ణువు ఎనిమిదో అవతారంగా శ్రీకృష్ణుని జన్మాష్టమి జరుపుకుంటామన్నారు. అధర్మంపై ధర్మానిదే తుది విజయమని శ్రీకృష్ణుని జననం బోధిస్తోందన్నారు. భగవద్గీత కేవలం మతపరమైన గ్రంథమే కాదని, కాలాతీతమైన జ్ఞానాన్ని, మానవాళికి కర్తవ్య బోధ, జీవిత సత్యాలను తెలియజేస్తోందని వెల్లడించారు. నేటి సమాజంలో భగవద్గీత పఠనం ఎంతో అవసరమని, శ్రీకృష్ణుని బోధనలు ఆచరణీయమని మంత్రి సవిత బోధనలు ఆచరణీయమని మంత్రి సవిత తెలిపారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడి బోధనల సారాంశాన్ని పలు కార్పొరేట్ సంస్థలు తమ కార్యకలాపాల్లో సైతం అనుసరిస్తుంటాయన్నారు.

**శ్రీకృష్ణుని బోధనలతో చంద్రన్న పాలన**

విధి నిర్వహణలో చిత్తశుద్ధి ఎంత అవసరమో భగవద్గీతలో శ్రీకృష్ణుడు బోధించాడని మంత్రి సవిత తెలిపారు. శ్రీకృష్ణుని బోధనలను సీఎం చంద్రబాబు తూ.చ. తప్పకుండా పాటిస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. రాగద్వేషాలకతీతంగా, కక్ష సాధింపులకు తావులేకుండా పాలన సాగిస్తున్నారని సీఎం చంద్రబాబును మంత్రి సవిత కొనియాడారు.

**కుట్రలు ఛేదిస్తూ...ఐక్యంగా ఉందాం...**

వెనుబడిన తరగతుల మధ్య మనస్పర్థలు సృష్టించి ఆ కులాల మధ్య సఖ్యతను దెబ్బతీయాలని కొందరు కుట్రలు పన్నుతున్నారని, వాటిని బీసీలు ఐక్యం ఎదుర్కోవాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. బీసీలంతా ఒకేతాటిపై ఉన్నప్పుడే సమస్యలు



పరిష్కారమవుతాయని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ కార్పొరేషన్ చైర్మన్ వెంకట శివుడు యాదవ్, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, శ్రీకృష్ణుని భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల అభివృద్ధికి కృషి చేస్తా..!

**- అక్రమ గ్రావెల్ తవ్వకాలను అరికట్టి.. పర్మిషన్ తో గ్రావెల్ తోలుకునే విధంగా చర్యలు తీసుకుంటాం..!**

**- యర్రబల్లి పాలెం చెరువు నుండి నేషనల్ హైవే కి టిప్పర్లతో తరలిస్తున్న మట్టిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్..!**



**వింజమూరు ఎల్లోసింగం ప్రతినిధి**

నియోజకవర్గంలోని చెరువులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరు యర్రబల్లి పాలెం చెరువు నుండి నేషనల్ హైవే కి టిప్పర్లతో గ్రావెల్ ను తరలిస్తున్న ప్రాంతాన్ని ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇరిగేషన్ ఈ ఈ తో ఫోన్ ద్వారా మాట్లాడి సమాచారం తెలుసుకున్నారు. 12 వేల క్యూబిక్ మీటర్ల మట్టికి పర్మిషన్ తీసుకొని తరలిస్తున్నారని, ఇప్పటివరకు ఎనిమిది వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించారని, మిగతాది తరలిస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని సుమారు 145 చెరువుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. చెరువులన్నిటికీ అధ్యక్షులను నియమించడం జరిగిందని, వారి పర్యవేక్షణలో చెరువుల అభివృద్ధి జరుగుతుందన్నారు. చెరువుల లోపల నియంత్రణ లేకుండా, గోతులు తీస్తున్నారని, ఇకపై అలా జరగకుండా క్రమ పద్ధతిగా, చెరువు అభివృద్ధి చెందేలాగా మట్టిని తీసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చెరువు అభివృద్ధి చెందేలాగా మట్టిని తీసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆదాయానికి ఎలాంటి గండి లేకుండా, పర్మిషన్ తో అధికారుల పర్యవేక్షణలో మట్టిని తరలించే విధంగా, చర్యల చేపడతామన్నారు. అదేవిధంగా వింజమూరు నుండి నంది గుంట కు వెళ్లే రహదారి పక్కన ఎడమ చేతి వైపు ఉన్న ప్రభుత్వ భూమిలో నుడా లేఅవుట్స్ ఏర్పాటు చేసి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చి, తద్వారా వింజమూరు అభివృద్ధికి కృషి చేయాలని ప్రణాళిక చేసామని, ఆ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. అదేవిధంగా జలదంకి మండలంలో భూ వివాదం జరుగుతుందని అక్కడికి వెళ్లి పరిశీలించి, ఏమి జరుగుతుందో తెలుసుకోవాలన్నారు. కనుక అందరం కలిసికట్టుగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, కే శ్రీనివాసులు నాయుడు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎవరు ఎవరు వాటా ఎంత జిందాల్ ను చేయబోయే రియల్ స్టేట్ వ్యాపారంలో ?

## ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ సూటి ప్రశ్న




**శృంగవరపుకోట, బొడ్డవారఎల్లోసింగం ప్రతినిధి**

జిందాల్ చేయబోయే రియల్ అధికారులకు, రాజకీయ పెద్దలకు వాటాలు ఉన్నాయని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ అన్నారు శుక్రవారం గుడ్డ వారిలో నిర్వాసితులను ఉద్దేశించి చల్లా జగన్ మాట్లాడుతూ జిందాల్ కోసం భూములు ఇచ్చి సర్వం కోల్పోయిన దళిత గిరిజన నిర్వాసితులు 61 రోజులుగా తీవ్ర ఆందోళన చెందుతుంటే అధికారులు గానీ, స్థానిక ప్రజా ప్రతినిధులు గాని నిర్వాసితుల తరపున ఒక్క మాట కూడా మాట్లాడకపోవడంతో నిర్వాసితులతోపాటు, ఈ ప్రాంత ప్రజానీకానికి పలు అనుమానాలు వస్తున్నాయని చల్లా జగన్ అనుమానం వ్యక్తం చేస్తూ ప్రశ్నించారు జిందాల్ యాజమాన్యంతో ఈ ప్రాంత ప్రజానీకానికి పలు అనుమానాలు వస్తున్నాయని చల్లా జగన్ అనుమానం వ్యక్తం చేస్తూ ప్రశ్నించారు జిందాల్ యాజమాన్యంతో రాష్ట్రంలో ఉన్న పెద్దల దగ్గర నుంచి ఎంపీ ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో పెద్దలతో పాటు, జిల్లా అధికారులు మండల అధికారులు కుమ్మక్కై జిందాల్ భూముల్లో వాటాలు తీసుకుంటున్నారని, అందువలనే జిందాల్ యాజమాన్యం చేస్తున్న రియల్ ఎస్టేట్ పూర్తి సహకారం అందిస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు నిర్వాహస్తులు అనుకుంటున్నారన్నారు నిరుపేదలైన ప్రజలు, నిర్వాసితులను గాలికి వదిలేసి జందాల్ యాజమాన్యానికి మద్దతు ఇవ్వడంతో అందరికీ అవే అనుమానాలు ఉన్నాయి అన్నారు జిందాల్ కిచ్చిన భూముల్లో పెద్దలకి అధికారులకి ఎకరాలకు కూడా కేటాయించాలని ఊహాగానాలు వినిపిస్తున్నాయన్నారు అందుకే జిందాల సమస్యను ఎలాగోలా గాలి వదిలేయాలని అధికారులు ప్రజల ప్రజలు పెద్దలు చూస్తున్నారన్నారు అధికారులు ప్రజాప్రతినిధులు ఎంత జిందాల్ కి కొమ్ము కాసిన నిర్వాస్తులు పోరాటాన్ని ఉధృతం చేస్తూనే ఉంటారని జగన్ హెచ్చరించారు

ఇప్పటికైనా పెద్దలు ప్రజాప్రతినిధులు ఇందాక తరపున కాకుండా పేద ప్రజానీకం వైపు నిలబడాలని కోరారు

# మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత

**విజయవాడ, ఎల్లోసింగం ప్రతినిధి**

ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్. ఓ. సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్ ) ను శుక్రవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో జనసేన పార్టీ 42 వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష, జనసేన ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ తిరుపతి సురేష్,కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందజేశారు. 42 వ డివిజన్, భవానిపురం ప్రాంతానికి చెందిన గుర్రాల పార్వతి (68) ఊపిరితిత్తుల సమస్య తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. తనకి మరింత మెరుగైన వైద్యం



అందించాలని వైద్యులు తెలపడంతో ఎల్ .ఓ. సీ కొరకు ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 2 లక్షల 95 వేల ఎల్. ఓ. సీ ను బాధితురాలు తనయుడు విజయ శేఖర్ కు ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. త్వరితగతిన ఎల్. ఓ సీ .ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు నున్న కృష్ణ, కృత్తివెంటి రామారావు, షర్మిల, సుజనా మిత్రా కోఆర్డినేటర్ సప్పా శ్రీనివాస్ , కొల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య మహిళల్ని నమ్మి బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయి

- ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషి ఫలితమే
- స్త్రీ నిధి రుణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- కనగానపల్లి మండలంలో 513మందికి 4.46కోట్ల రుణాలు అందజేత
- రుణం తీసుకున్న ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవా సూచన

కనగానపల్లి ఎల్లోసింగం ప్రతినిధి

సామాన్య మహిళలను నమ్మి బ్యాంకులు కోట్ల రూపాయలు నిధులు ఇస్తున్నాయంటే.. అది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన కృషి ఫలితమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆమె స్త్రీ నిధి రుణాలు అందజేశారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఒక పండుగ వాతావరణంలో ఈ రుణాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏతో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కనగానపల్లి మండలంలోని 513మంది స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.4.46కోట్ల రుణాలకు సంబంధించిన మెగా చెక్కును ఎమ్మెల్యే సునీత మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళను.. తమ కాళ్ల మీద తాము నిలబడటమే కాకుండా కుటుంబాల్ని పోషించే స్థాయికి తీసుకొచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబేనన్నారు. ఆ రోజు ఆయన డ్వాక్రా సంఘాలను తీసుకుని రాకపోతే.. మహిళల పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. ఈ రోజు మహిళలు స్వయంగా వ్యాపారంతో పాటు ఇతర వాటిలో రాణిస్తున్నారన్నారు. ఎవరికైనా బ్యాంకులు రుణాలు ఇవ్వాలంటే అంత తొందరగా నమ్మరని.. కానీ డ్వాక్రా సంఘాలకు ఏమాత్రం ఆలోచించకుండా కోట్ల రూపాయలు రుణాలు ఇస్తున్నారన్నారు. ప్రస్తుతం రుణం తీసుకున్న ప్రతి మహిళ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతే కాకుండా క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు. గ్రూపులు ఎక్కడా ఢీఫాల్ట్ లో పడకుండా చూసుకోవాలన్నారు. ఇప్పుడు రూ.4.46కోట్ల రుణాలు తీసుకున్నారని.. ఇది 20కోట్లకు చేరేలా మహిళలు రాణించాలన్నారు. మహిళల కోసం ఈ ప్రభుత్వం ఎన్నో చేస్తోందని.. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం, ఉచితంగా గ్యాస్ సిలిండర్లు వంటివి అందిస్తున్నామన్నారు. తాజాగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కూడా కల్పించారన్నారు. దీనిపై ప్రతి మహిళ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. త్వరలోనే ఆడబిడ్డ నిధి పథకం కూడా అమలవుతుందని.. ఇందుకు సంబంధించిన సర్వే కూడా ఆడబిడ్డ నిధి పథకం కూడా అమలవుతుందని.. ఇందుకు





సంబంధించిన సర్వే కూడా జరుగుతోందన్నారు. అలాగే 50ఏళ్లకే పింఛన్ ఇచ్చే పథకం కూడా అమలు చేస్తారని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. అనంతరం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వివిధ సమస్యల పరిష్కారంపై అధికారులు నాయకులతో సమావేశమయ్యారు...

## అంతరాష్ట్ర సమస్య పరిష్కారంతో 24,640 ఎకరాలకు సాగునీరు లభ్యం

### వి.కె.ఎం.ఎన్.జె.ఆర్.పి.డివిజన్ ఈఈ ఎ.డిల్లీశ్వరరావు

పార్వతీపురం, ఆగస్టు 22 :ఎల్లోసింగం ప్రతినిధి

అంతరాష్ట్ర సమస్య పరిష్కారంతో జంఝావతి జలాశయం ద్వారా పూర్తిస్థాయిలో ప్రయోజనం పొందవచ్చని వి.కె.ఎం.ఎన్.జె. ఆర్.పి.డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీరు ఎ.డిల్లీశ్వరరావు తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఒక దిన పత్రికలో ప్రచురితమైన జంఝాటం వీడింది.... జంఝావతి మురిసింది శీర్షికకు స్పందిస్తూ శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని 5 మండలాల పరిధిలో గల 75 గ్రామాలకు చెందిన 24,640 ఎకరాలకి సాగునీరు సరఫరా చేసేలా ఈ ప్రాజెక్ట్ డిజైన్ చేయబడిందని అన్నారు. అయితే ఒడిషా ప్రభుత్వం నుంచి అనుమతి లభించనందున నదీ పరివాహక భూములు ముంపుకు గురి కాకుండా రూ 5 కోట్ల వ్యయంతో 2006లో రబ్బరు డ్యామును నిర్మించి 247 క్యూసెక్కుల నీటిని నిల్వచేసి, ఎత్తి పోతల పథకం ద్వారా 1 ఆర్ కాలువ ద్వారా ఖరీఫ్ లో 9వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తున్నట్లు చెప్పారు. దంగభద్ర వద్ద కి.మీ 4.100 నుండి కి.మీ 5.400 కాలువ డీప్ కట్ రీచ్ పనులను 2021లో రూ.3.26 కోట్లకు పరిపాలన అనుమతులు ఇవ్వగా, 2022లో రూ.2.94 కోట్లకు గుత్తేదారునితో ఒప్పందం జరిగిందని అన్నారు. గుత్తేదారు దంగభద్ర వద్ద పూడిక తీతలు, ఈజనింగ్ ఆఫ్ స్లోప్స్ పనులు చేయటం జరిగిందని, ఇప్పటివరకు 40శాతం పనిని పూర్తిచేసారని తెలిపారు. అందుకుగాను రూ.27 లక్షలు చెల్లింపులు చేయగా, ఇంకనూ



రూ.84 లక్షలు బకాయిలు ఉన్నప్పటికీ, మిగిలిన పని ఈ సీజన్ లో ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు.అంతరాష్ట్ర సమస్య పరిష్కారం జరిగితే ప్రభుత్వం ఆశించినట్లుగా 24,640 ఎకరాలకి సాగునీరు సరఫరా అవుతుందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## ఘనంగా డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ మొదటి వార్షికోత్సవం

విజయవాడ, ఎల్లోసింగం ప్రతినిధి



డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ మొదటి వార్షికోత్సవ సందర్భంగా ఈరోజు సెంట్రల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి డొక్కా సీతమ్మ పేరు మీద ప్లేటు, గ్లాసు ముత్తైదులుకు తాంబూలాలు ఇవ్వటం జరిగింది. డొక్కా సీతమ్మ అన్నదానానికి సెంట్రల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బోండా ఉమా 50 వేల రూపాయలు సహాయం అందించి ఇకనుంచి నేను మీకు తోడు ఉన్నానని చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఈ అన్నదాన కార్యక్రమం నెలకి ఒకసారి పెట్టడం జరుగుతుంది మొదటి సంవత్సరం పూర్తి చేసుకుని రెండవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ప్రతి నెల రెండుసార్లు ఈ అన్నదాన కార్యక్రమాన్ని చెయ్యాలి అని నిర్ణయించుకున్నామన్నారు. ఈ కార్యక్రమం హాజరైన 58వ డివిజన్ ప్రధాన కార్యదర్శి రవి కి టిడిపి పార్టీ నాయకులకి ట్రస్ట్ మెంబర్స్ కి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. నేను చేసే ప్రతి కార్యక్రమానికి నన్ను ముందుండి నడిపిస్తున్న ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుకి, నాకు ప్రతి నెల అన్నదానానికి సహాయం చేస్తున్న మా డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ దాతలకి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు అవుటుపల్లి విజయ కుమారి తెలియజేశారు.

## జిల్లాలో ఎరువుల కొరత లేదు రైతులు ఆందోళన చెందవద్దు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విజయనగరం, ఆగస్టు 22ఎల్లోసింగం ప్రతినిధి

జిల్లాలో ఎరువులకు కొరత లేదని, సరిపడి నంత స్టాకు సిద్దంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని ఆయన కోరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డిజిపి, ఇతర ఉన్నతాధికారులు వివిధ జిల్లాల కలెక్టర్లు, జెసిలతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ మేరకు మన జిల్లాలోని ఎరువుల పరిస్థితి, పంటల స్థితిగతులను వారికి కలెక్టర్ అంబేద్కర్ వివరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్‌లో జిల్లాలో ఇప్పటివరకు 84,998 హెక్టార్లలో వివిధ పంటల సాగు జరిగిందని తెలిపారు. గత సంవత్సరంతో పోల్చినట్లయితే, ఈ ఏడాది ఇప్పటివరకు 11 శాతం అధికంగా సాగయ్యిందని తెలిపారు. గత సంవత్సరం ఇదే సమయానికి వివిధ పంటల యొక్క సాగు 71,684 హెక్టార్లతో జరిగిందని, 13.314 హెక్టార్లలో అదనంగా వివిధ పంటల సాగు జరుగుతోందని తెలిపారు. ప్రస్తుతం ఉన్నవివిధ పంటలకు గాను 36,740 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు 25,605 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందిని చెప్పారు. ప్రస్తుతము మన వద్ద 2,339 మెట్రిక్ టన్నుల యూరియా, 1,330 మెట్రిక్ టన్నుల డి ఏ పి , రైతు సేవాకేంద్రాలు మరియు ప్రైవేటు వ్యాపారుల వద్ద అందుబాటులో ఉందని తెలిపారు. ఈ నెలాఖరు లోపు 3,000 టన్నుల యూరియా అవసరం ఉంటుందని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని, త్వరలోనే యూరియా వచ్చే అవకాశం ఉందని తెలిపారు.మండల స్థాయిలో తహసిల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్, సివిల్ త్వరలోనే యూరియా వచ్చే అవకాశం ఉందని తెలిపారు.మండల స్థాయిలో తహసిల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసిల్దార్లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, మండలంలోని అన్ని ఎరువుల దుకాణాలు, ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవాకేంద్రాలను తనిఖీ చేయిస్తామని ప్రకటించారు. ఆయా షాపులకు సరఫరా అయిన ఎరువులు, పంపిణీ, నిల్వలపై వారం రోజులలో తమకు నివేదికను అందజేయాలని ఆదేశించారు. ఎరువులకు ప్రక్కదారిపట్టించినా, షాపుల్లో ఎరువులతో బాటు ఇతర సరుకులు కొనాలని రైతులను బలవంతం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో జెసి ఎస్.సేతు మాధవన్, వ్యవసాయశాఖ జెడి విటి రామారావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ ఎన్.వెంకటేష్ పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే టిడిపి లక్ష్యం

- మృతి చెందిన కార్యకర్త సుధీర్ కుటుంబానికి పార్టీ 5 లక్షల సాయం
- బాధిత కుటుంబానికి చెక్కు అందించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ
- విపిఆర్ ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందిస్తాం

పడుగుపాడుఎల్లో సింగం ప్రతినిధి....

కార్యకర్తలను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడు గారు, నారా లోకేష్ గార్ల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, కార్యకర్తలే పార్టీకి ప్రాణమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. పడుగుపాడులో సొసైటీల ఛైర్మన్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని బాధిత కుటుంబానికి పార్టీ తరపున 5 లక్షల చెక్కును అందించారు. వివరాల మేరకు.. జమ్మిపాలెంకు చెందిన మల్లపాటి సుధీర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త. రూ.100తో పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కష్టపడి పనిచేశారు. అయితే 3 నెలల కిందట రోడ్డు ప్రమాదంలో సుధీర్ మృత్యువాత పడ్డారు. దాంతో ఆ కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా పోయింది. దీనిపై వెంటనే స్పందించిన మండల పార్టీ నాయకులు విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లారు. సుధీర్ సభ్యత్వ కార్డులు, మృతి వివరాలు తెలియజేశారు. దాంతో వెంటనే అధిష్టానం కార్యకర్త సుధీర్ కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును మంజూరు చేసింది. ఆ చెక్కును శనివారం ఎమ్మెల్యే ప్రశాంతమ్మ బాధిత కుటుంబానికి అందజేశారు. సుధీర్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తున్న సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి సహాయ సహకారాలతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుధీర్ కుటుంబానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని ఆమె వెల్లడించారు.



## బీసీ సంక్షేమ హాస్టల్లో మెరుగైన విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలి

- రాష్ట్రంలోనీ వసతి గృహాలలో 244 మంది నాల్గవ తరగతి సిబ్బందినీ నియమించడం జరుగుతుంది
- బి.సి. సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సత్యనారాయణ

రాజమహేంద్రవరం, ఎల్లో సింగం ప్రతినిధి....

బీసీ సంక్షేమ హాస్టల్లో మెరుగైన విద్య ను అందించే విధంగా చర్యలు తీసు కోవాలని బి. సి. సంక్షేమశాఖ ప్రిన్సి పల్ సెక్రటరీ, ఎస్ సత్యనారాయణ తెలిపా రు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లో సమావేశ మందిరంలో సమైక్య తూర్పు, పశ్చి మ గోదావరి జిల్లాల పరిధిలోని హెచ్ డబ్ల్యు ఓల కార్యక్రమంలో సత్యనా రాయణ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖ హెచ్ డబ్ల్యు ఓ ల పనితీరు మెరుగుపరుచుకునేందుకు వారి పనితీరు తెలుసుకునేందుకు నూతన విధానాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీ సర్లను విధి నిర్వహణలను విభ జించి ప్రతిదానికి కొన్ని మార్కులు కేటాయించడం జరిగిందని తెలిపా రు. సెప్టెంబర్ 5 వ తేదీ నాటికి రాష్ట్రంలోనీ వసతి గృహాలలో 244 మంది నాల్గవ తరగతి సిబ్బందినీ నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ, సంచాలకులు, ఏ. మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాల్లో ఉన్న డి ఎస్ డబ్ల్యూ ఓ లు ముఖ్య పాత్ర పోషించి, విద్యార్థులకు మెరుగైన వసతి కల్పిం చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డి ఎస్ డబ్ల్యూ ఓ లు ఆయా




జిల్లాల కలెక్టర్లను సంప్రదించి ఆయా వసతి గృ హాలలో ఉన్న సమస్యలు తెలి య పరిచి వారి నుండి నిధులు పొందేలా జిల్లా అధి కారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి జిల్లాల్లో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి విద్యార్థి యొక్క ఎఫ్ ఆర్ ఎస్ హాజరు ద్వారా మరింత సమర్థవంతంగా ప్రభుత్వ ఆశయాలు చేర్చడం సాధ్యం అవుతుందని, ప్రజల్లో కూడా ఆమేరకు సానుకూలత స్పందన ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎడిషనల్ డైరెక్టర్ ఆఫ్. బి. సి. వెల్ఫేర్,డి సి ఎస్. రాజు, ఎమ్ జె పి. రెసిడెన్షి యల్ స్కూల్ సెక్రటరీ, పి మాధవి లత, డి ఎస్ డబ్ల్యూ ఓ లు, బి. శశాంక, సత్య రమేష్,వెంకటేశ్వరరావు, ఏ బి సి డబ్లయు వో లు ముత్యాల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి సహకరించాలని మంత్రికి ఎమ్మెల్యే వినతి...

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి.....



బొబ్బిలి పట్టణ అభివృ ద్ధికి సహకరించాలని రా ష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణను ఎమ్మెల్యే బేబినాయన కోరారు. శుక్రవారం అమరావతిలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ను ఎమ్మెల్యే బేబినాయన,బొబ్బిలి పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు లు మర్యాదపూర్వకంగా కలిశారు. బొబ్బిలి పట్టణ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మంత్రి నారాయణ తో మాట్లా డుతూ ప్రధానంగా బొబ్బిలి పట్టణ రోడ్ల సమస్య, టిడ్కో గృహాల పంపిణీ, ఏ ఐ ఐ బి వాటర్ స్కీమ్ గురించి మంత్రి కి వివరించారు. సానుకూలంగా పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ స్పందిం చినట్లు ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. వీలైనంత త్వరగా ఈ సమస్యలను పరిష్కరిం చేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం విజిలెన్స్ విభాగం సమావేశం

తిరుపతి, ఎల్లో సింగం ప్రతినిధి....


తిరుమల స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు జరగనున్న సందర్భంగా భక్తులు అనేక సుదూర ప్రాంతాల నుండి వచ్చే అవకాశం ఎక్కువ ఉంది కాబట్టి భక్తులకు ఎలాంటి ప్రయాణంలో అసౌకర్యం కలగకుండా అధిక చార్జీలు వసూలు చేయకుండా చార్జీల నియంత్రణకు రవాణా శాఖ అధికారులు పోలీస్ శాఖ వారితో మరియు తిరుమల తిరుపతి దేవస్థానం విజిలెన్స్ విభాగం వారితో స్థానిక జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి ట్రాఫిక్ డిఎస్పీ రామకృష్ణా చారి మాట్లాడుతూ ప్రాథమికంగా యాత్రికులకి మీరే మార్గ నిర్దేశకులు గా ఉండాలని యాత్రికుల పట్ల సద్భావన కలిగి ఉండాలని తెలియజేశారు. తిరుమల ట్రాఫిక్ సిఐ హరి ప్రసాద్ మాట్లాడుతూ తిరుమలలో నిర్దేశించిన పార్కింగ్ స్థలాల్లో మాత్రమే వాహనాలు నిలపాలని లేదంటే వారిపై కఠినచర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలియజేశారు. తిరుపతి ట్రాఫిక్ సిఐ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ అధిక ట్రాఫిక్ రద్దీ కారణంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు మరియు వన్ వే రహదారి నిబంధన అతిక్రమణ చేయకుండా వాహనదారులంతా క్రమశిక్షణతో మెలగాలని తెలియజేశారు.

స్థానిక మోటార్ వాహనాలు తనిఖీ అధికారులు వనం వెంకట సుబ్రహ్మణ్యం మరియు శ్రీనివాసరావు సమావేశంలో పాల్గొన్న మోటార్ క్యాబ్ మరియు మ్యాక్సీ క్యాబ్ వాహన యాజమాన్య సంఘ ప్రతినిధులతో ధరల నియంత్రణ గురించి ప్రాథమిక ప్రాథమిక నివేదిక తయారు చేశారు. జాతీయ రహదారిలో టోల్ గేట్లు మరియు దేవస్థాన పార్కింగ్




రుసుములపై వాహన యాజమాన్యం నిర్దేశించిన వాహన చార్జీలకు అదనంగా రుసుము పెంచాలని అభ్యర్థించారు. తదుపరి సమావేశంలో వాహన చార్జీలు నిర్ణయిస్తామని అధికారులు తెలియజేశారుఈ సమావేశంలో తిరుపతి మరియు తిరుమల మోటర్ క్యాబ్ మరియు మ్యాక్సీ క్యాబ్ సంఘ ప్రతినిధులు, స్థానిక మోటర్ వాహనాలు తనిఖీ అధికారులు అతికా నాజ్, శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు, జిల్లా ఎన్ఫోర్స్మెంట్ వాహన తనిఖీ అధికారులు మోహన్ కుమార్, రమణ నాయక్, ఆంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యే బేబినాయన...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....

శ్రావణమాసం పురస్క రించుకుని విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మ వారి ఆలయంలో బొబ్బి లి ఎమ్మెల్యే బేబినాయ న శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి,వేదపండి తుల ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం గణపతి పూజ, కనకదుర్గమ్మ అమ్మవారి కలశ స్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో బొబ్బిలి పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు కూడా పాల్గొని శ్రావణ శుక్రవారం అమ్మ వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు బొబ్బిలి నియోజకవర్గంలో ప్రజ లందరూ సుఖ,శాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.

# ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ముంపు మండలాలకు వచ్చి స్థిరపడిన వాళ్లకి పోలవరం ప్యాకేజీ ఎందుకు?

**- స్థానిక ఆదివాసులకు పూర్వం నుండి ఏజెన్సీ లో ఉన్న నాన్ ట్రైబల్స్ కు మాత్రమే పోలవరం ప్యాకేజీ ఇవ్వాలి!**

**-ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్.**

రంపచోడవరం ఆగస్టు 22 (ఎల్లో సింగం ప్రతినిధి) :ఆదివాసీలకు రక్షణ కవచమైన ఐదవ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ మైదాన ప్రాంతాల నుండి 1970 తర్వాత ఏజెన్సీ ప్రాంతాల్లోకి వలసలు వచ్చి స్థిర నివాసాలు, అక్రమ కట్టడాలు, వ్యాపారాలు నిర్మించుకుని ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడిచిన నాన్ ట్రైబల్స్ కు పోలవరం ప్యాకేజీ ఎందుకు ఇవ్వాలి అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు? చట్ట విరుద్ధంగా ఏజెన్సీ ప్రాంతం లోకి చొరబడి ఆదివాసి చట్టాలను నీరుగారచడమే కాకుండా ఆదివాసి సంస్కృతిని ధ్వంసం చేసి నేడు ఆదివాసి భూభాగాన్ని కబ్జా చేసి అక్రమ కట్టడాలు, వ్యాపారాలు చేస్తున్న వారికి పోలవరం ప్యాకేజీ ఇవ్వటం అంటే ప్రభుత్వం అక్రమాలను ప్రోత్సహించినట్లే అని ఆయన విమర్శించారు. అక్రమ దారులకు కోట్లాది రూపాయలు ప్యాకేజీ ఇవ్వటం వలన ప్రజాధనం వృధా చేయడమే అవుతుందని ఆయన అన్నారు. పోలవరం నష్టపరిహారం చెల్లింపు విషయంలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయని ఒక నాన్ ట్రైబల్ కుటుంబానికే ఐదు నుంచి పది రకాల నివాసాలు ఉన్నట్టు వ్యాపారాలు ఉన్నట్లు నమోదు చేసుకుని తప్పుడు పద్ధతిలో ప్రభుత్వాన్ని మోసం చేసి ప్యాకేజీ పొందాలని వలస నాన్ ట్రైబల్స్ కుట్రలు చేస్తున్నారని, ఈ తప్పుడు తడకల్లో కమిషన్ కోసం అధికారులు కూడా కక్కుర్తి పడి నాన్ ట్రైబల్స్ నీ అక్రమ మార్గంలో కమిషన్ కోసం అధికారులు కూడా కక్కుర్తి పడి నాన్ ట్రైబల్స్ నీ అక్రమ మార్గంలో పిడిఎఫ్ లిస్టులో నిన్న మొన్న ఏజెన్సీలో చొరబడ్డ వాళ్లకు కూడా నమోదు చేరుస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో ఇచ్చిన పునరావాస ప్యాకేజీ లో కూడా ఇటువంటి తప్పులు దొర్లాయని అయితే ప్రస్తుతం ఇవ్వబోతున్న ప్యాకేజీలు మాత్రం భారీ ఎత్తున అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఇప్పటి కైనా ప్రభుత్వం మేల్కొని ప్రజాధనాన్ని వృధా చేయకుండా ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పోలవరం ముంపు ప్రాంతంలోకి వలసలు వచ్చిన వాళ్లకి మరియు పోలవరం ప్యాకేజీ కోసమే ఈ మధ్యకాలంలో పోలవరం ముంపు ప్రాంతంలో అక్రమ కట్టడాలు కట్టి వాటన్నిటినీ పిడిఎఫ్ లిస్టులో చేర్చిన నాన్ ట్రైబల్స్ నీ గుర్తించి తొలగించాలని, తప్పుడు పద్ధతులు పిడిఎఫ్ లిస్టులో చేర్చిన అధికారులపై పిడిఎఫ్ లిస్టులో చేరిన నాన్ ట్రైబల్స్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఆదివాసులకు మరియు పూర్వం నుండి ఏజెన్సీ ప్రాంతంలో ఉంటున్నటువంటి నాన్ ట్రైబల్స్ కు మాత్రమే పోలవరం ప్యాకేజీ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



అదేవిధంగా అధికారులు మరియు కొంతమంది నాన్ ట్రైబల్స్ చేస్తున్న ఈ కుట్రలపై సి బి సి ఐ డి తో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

## ఏజెన్సీలో ప్రతి సబ్ సెంటర్లో వివిధ వ్యాధులకు సంబంధించిన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలి

## రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం





రంపచోడవరం ఆగస్టు 22 (ఎల్లో సింగం ప్రతినిధి): శుక్రవారం రంపచోడవరం మండలం ముసురుమిల్లి ఏఎన్ఎం సబ్ సెంటర్ ను, అంగన్వాడి కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్ట సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రతి ఏఎన్ఎం సబ్ సెంటర్లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు ఎప్పటికప్పుడు సిద్ధముగా ఉంచాలని ఆయన అన్నారు. సబ్ సెంటర్ పరిధిలో గ్రామాలలో ఏఎన్ఎంలు ఎప్పటికప్పుడు పర్యటించి వివిధ గ్రామాలలో ఏఎన్ఎంలు ఎప్పటికప్పుడు పర్యటించి వివిధ రకాలైన జరాలున్న వారిని గుర్తించి రక్త నమూనాలు స్వీకరించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో మలేరియా దోమలు ప్రబలకుండా మలేరియా స్ప్రేయింగ్ ప్రతి ఇంట్లో చేయించాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఇదే గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని ప్రాజెక్టు అధికారి పరిశీలించారు. ప్రతి అంగన్వాడి కేంద్రాలలో బాల బాలికలకు ఆటపాటలతో చదువుపై దృష్టి పెట్టే విధంగా ప్రోత్సహించాలని ఆయన అన్నారు. అంగనవాడి కేంద్రాలలోని బాలబాలికలకు గుడ్లు పాలు తదితర ఆహార పదార్థాలు ఎప్పటికప్పుడు బాల బాలికలకు అందజేయాలని ఆయన అన్నారు. ప్రాజెక్ట్ అధికారి వెంట వెంట ఏ డి ఎం %డ% హెచ్ ఓ డాక్టర్ డేవిడ్, మలేరియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోతిలో పడి గాయాల పాలైన భాస్కరరావు కి మెరుగైన వైద్యం అందించాలి

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తి

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి: పార్వతిపురం కొమరాడ మండలం,సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి మాట్లాడుతూ శుక్రవారం రాత్రి పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం రాంబద్రపురం గాంధీ మరియు గాంధీ నగరం గ్రామాల మధ్య పార్వతీపురం నుండి కు నేరు మీదగా మూడు రాష్ట్రాలకు వెళ్లే అంతరాష్ట్ర రహదారి పైన పెద్ద గొయ్యి ఏర్పడటం వల్ల ఆ గొయ్యిలో ఉలిపిరి పంచాయతీ అల్లు వాడి గ్రామానికి చెందిన భాస్కర రావు అనే వ్యక్తి కొమరాడ నుండి తమ గ్రామానికి వెళ్తున్న సందర్భంగా రాత్రి 7 గంటల 30 నిమిషాలకు టూవీలర్ మీద వెళ్తున్న సందర్భంగా ఆ గోతిలో పడిపోవడంతో తీవ్ర గాయాలై రాంబద్రపురం ప్రాథమిక ఆరోగ్యంద్రానికి తరలించగా అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్ర ఆస్పత్రికి 108 వాహనం మీద పంపించడం జరిగింది ఈ సందర్భంగా రాంబద్రపురం గ్రామానికి చెందిన యూత్ కుర్రవాళ్ళు ఈ రాత్రివేళ ఈ గొయ్యెను అతి వేగంగా కప్పడం జరిగిందిఇలాంటి సందర్భంలో ఇప్పటికే పార్వతీపురం నుండి అర్తం గ్రామం వద్ద కోటిపాము రైస్ మిల్ వద్ద బంగారంపేట గ్రామం వద్ద సాలపదం గ్రామ సమీపంలో పెద్ద పెద్ద గొయ్యిలు ఈ రహదారిపై ఉన్నాయి కాబట్టి వెంటనే రోడ్ల భవనాల శాఖ అధికారులు ఈ గొయ్యలను పూర్తి చేసి అటు వాహనదారు లకు ఇటు ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కోరుతున్నాం అలాగే నాలుగు కోట్లు కూడా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కోరుతున్నాం అలాగే నాలుగు కోట్లు కూడటెండర్ వేస్తామని చెప్పారు కాబట్టి ఆ నాలుగు కోట్లకు ఈ నెలాఖరు కల్లా టెండర్ వేసి ఈ రహదారి మార్గంలో ఉన్న పూర్తిగా గోతులన్నీ కప్పి అన్ని విధాలుగా వాహనదారులకు ప్రయాణికులకు భరోసా కల్పించాలని లేనియెడల ఈ సమస్య పైన భవిష్యత్తులో వాహనదారులతో ప్రయాణికులతో



మరియు గ్రామ ప్రజలందరితో కలిసి భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా అటు పాలకులకు ఇటు అధికారులకి విన్నవించుకుంటున్నారు.

## నిబంధనలు పాటిస్తూ గణేష్ నవ రాత్రులు జరుపుకోవాలి : సీఐ ప్రతాప్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 22 : ఎల్లో సింగం ప్రతినిధి: పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణేష్ నవ రాత్రులను జరుపుకోవాలని టూ టౌన్ సీఐ ప్రతాప్ నిర్వాహకులకు సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులతో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు పొందాలన్నారు. వెబ్ సైట్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు..

## మార్కాపురంలో ఇస్కాన్ భక్త సమాజానికి ఘన స్వాగతం





మార్కాపురం, ఆగస్ట్ 22: ఎల్లోసింగం ప్రతినిధి దేశవ్యాప్తంగా ఎడ్ల బండిపై శాంతి సందేశంతో ప్రయాణిస్తున్న ఇస్కాన్ భక్త సమాజం శుక్రవారం మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ ప్రాంతాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, వారి సతీమణి కందుల వసంత లక్ష్మి భక్తులైన స్వాములతో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వారు భగవద్గీత, రామాయణం వంటి పవిత్ర గ్రంథాలను కొనుగోలు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాముల ఆశీస్సులు తీసుకుని భక్తి పరమార్థాన్ని ప్రజలతో పంచుకునే ప్రయత్నం చేశారు. భక్త సమాజం ప్రయాణించే విధానం, వారి శాంతి సందేశం స్థానిక ప్రజలను ఆకట్టుకుంది.

# ఆటో కార్మికులకు జ్యోతుల నెహ్రూ కుటుంబం సహాయ హస్తం

- 1,740 మందికి 25 కేజీల బియ్యం పంపిణీ
- శ్రీ శక్తి బస్సుల వల్ల వచ్చిన ఇబ్బందులకు తాత్కాలిక ఉపశమనం
- ఇన్సూరెన్స్, ఇళ్ల స్థలాల కోసం చర్యలుకొనసాగింపు
- ప్రతి ఆటో వద్దకు వెళ్లి బియ్యం అందజేసిన నెహ్రూ

కాకినాడ జిల్లా జగ్గంపేట ఎల్లో సింగం ప్రతినిధి....

స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపం లో శ్రీ శక్తి ఉచిత బస్సు పథకం కారణంగా ఆటో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం 4 మండలాలకు సంబంధించిన 1740 మంది ఆటో కార్మికులకు ఒక్కొక్కరికి 25 కేజీలు బియ్యం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా ఆటో కార్మికులకు చిరు సహాయం అందించాలని ఈ కార్యక్రమం తీసుకున్నానని అన్నారు. అదేవిధంగా ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం అందించడమే కాకుండా ఎమ్మెల్యే జ్యోతుల ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం అందించడమే కాకుండా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో ప్రభుత్వం ద్వారా మూడు సెంట్లు ఇళ్ల స్థలం అందించడం జరుగుతుందన్నారు. ఆటో కార్మికులకు ఆటోలు నిలుపుదల చేసుకునేందుకు స్థలం, ఆఫీసు ఏర్పాటు చేసుకోవడానికి కూడా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈరోజు జ్యోతుల నవీన్ ఇస్తున్న ఈ సాయం తాత్కాలిక ఉపశమనం అని మీకు ప్రభుత్వ ద్వారా మీ సమస్యలను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా మీకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగ్గంపేట గోకవరం రోడ్డులోని మినీ ఇండస్ట్రియల్ పార్కులో అర్హులైన వారికి ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తానని నీకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ముందుంటానని ఎమ్మెల్యే నెహ్రూ హామీ ఇచ్చారు. అనంతరం ప్రతి ఆటో వద్దకు వెళ్లి బియ్యం పంపిణీ చేశారు.




ప్రతి ఆటో వద్దకు వెళ్లి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అనీష్ నెహ్రూ, ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, జీను మణిబాబు, పో తుల మోహనరావు, మారిశెట్టి భద్రం, వీరం రెడ్డి కాశి బాబు, పిల్ల చంటిబాబు పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, సొసైటీ చైర్మన్ లు, క్లస్టర్ ఇన్చార్జులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# యూరియా కొరత రానివ్వకుండా ప్రభుత్వం చర్యలు

- గత ఖరీఫ్ కంటే ఎక్కువగా ఎరువుల సరఫరా
- 2025 ఖరీఫ్ లో అదనంగా అందుబాటులో 83 వేల టన్నుల యూరియా
- విజిలెన్స్ నిఘా... జిల్లాల వారీ మానిటరింగ్
- యూరియా కొరతపై రైతులు ఆందోళన చెందొద్దు
- రైతులకు వ్యవసాయ శాఖ భరోసా
- ఎరువులు బ్లాక్ మార్కెట్టుకు తరలకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సీఎస్ ఆదేశం

అమరావతి, ఎల్లో సింగం ప్రతినిధి....

యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన చెందొద్దని వ్యవసాయ శాఖ భరోసా ఇస్తోంది. అవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని అధికారులు చెప్పారు. గతం కంటే ఇప్పుడు ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. అలాగే రైతులు కూడా అవసరానికి తగ్గట్టే యూరియాను కొనుగోలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. రైతుల ఎరువుల అవసరాలను తీర్చేందుకు... సమయానికి, సమృద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వ్యవసాయ శాఖ స్పష్టం చేస్తోంది. క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టిందని చెప్పారు. అలాగే ధరలు పెరగకుండా చూస్తున్నామని అధికారులు చెబుతున్నారు. 2025 ఖరీఫ్ సీజన్లో రాష్ట్రంలో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ప్రణాళికలతో ఎరువుల సరఫరా చేపట్టింది. గత ఖరీఫ్ సీజన్లో మొత్తం 8,76,928 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ సంవత్సరం అదే కాలానికి 10,96,239 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగమయ్యాయి. అంటే, గత సంవత్సరం కంటే 2,19,311 మెట్రిక్ టన్నులు అధికంగా ఎరువులను రైతులు కొనుగోలు చేశారు.

**ఎరువుల వినియోగం ఇలా...**

యూరియా వినియోగం 2024లో 3,74,290 మెట్రిక్ టన్నుల నుంచి ఈసారి 4,57,727 మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇది 83,436 మెట్రిక్ టన్నుల అధిక వినియోగాన్ని సూచిస్తోందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. డీఏపీ వినియోగం 1,17,582 మెట్రిక్ టన్నుల నుంచి 1,37,884 మెట్రిక్ టన్నులకు పెరిగి 20,302 మెట్రిక్ టన్నుల పెరుగుదల కన్పిస్తోన్న విషయాన్ని అధికారులు వివరిస్తున్నారు. పొటాష్ వినియోగం 39,054 మెట్రిక్ టన్నుల నుంచి 54,276 మెట్రిక్ టన్నులకు పెరిగి 15,222 మెట్రిక్ టన్నుల మేర పెరిగిందని అధికారులు చెబుతున్నారు. ఇక కాంప్లెక్స్ ఎరువులు 2,83,866 మెట్రిక్ టన్నుల నుంచి 3,74,229 మెట్రిక్ టన్నులకు చేరి 90,363 మెట్రిక్ టన్నుల వినియోగం ఎక్కువైంది. సూపర్ ఫాస్ఫేట్ వినియోగం కూడా 62,136 మెట్రిక్ టన్నుల నుంచి 72,123 మెట్రిక్ టన్నులకు పెరిగి 9,987 మెట్రిక్ టన్నుల పెరుగుదల కనబరిచిందని అధికారులు చెప్పారు.

**మార్క్ ఫెడ్ కు మరింతగా ఎరువుల కేటాయింపులు**

యూరియా...ఎరువుల కొరత రాకుండా నెలవారీ సరఫరా ప్రణాళికలు అమలు చేసి, అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో ఎరువులు అందుబాటులోకి తీసుకువస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కొందరు రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేస్తున్నారని దీని వల్ల ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్ కోసమే కాకుండా.. రబీ సీజన్ నిమిత్తమూ ఇప్పుడే ఎరువులను కొనుగోలు చేస్తున్నట్టు తాము గుర్తించినట్టు అధికారులు వివరిస్తున్నారు. రబీ సీజన్లో కూడా ఎరువులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని... రబీ సీజన్ నిమిత్తం 9.22 లక్షల మెట్రిక్ టన్నుల మేర ఎరువులు ఏపీకి కేటాయించారని అధికారులు చెబుతున్నారు. రైతులకు యూరియా సరఫరాలో ఇబ్బంది లేకుండా ఉండేలా అందుబాటులో ఉంచామని యూరియా సరఫరాలో ఇబ్బంది లేకుండా ఉండేలా అందుబాటులో ఉంచామనివెల్లడిస్తున్నారు. యూరియా, ఎరువుల సరఫరా ఎక్కువగా ఉందని అధికారులు వివరించారు. ఇంతే కాకుండా.. రైతులకు మరింత భరోసా కల్పించేలా మార్క్ ఫెడ్ కు ఎరువుల కేటాయింపులను పెంచుతున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు. అందుబాటులో ఉన్న ఎరువుల్లో ఇకపై 70 శాతం ఎరువులను మార్క్ ఫెడ్ కు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఎరువుల సరఫరా విషయంలో నిత్యం ట్రాకింగ్ పెట్టేలా చూడాలని... బ్లాక్ మార్కెట్టుకు తరలించిన వారిపై కేసులు పెట్టాలని.. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

**ఎరువుల కొరత లేకుండా చూడండి: సీఎం సమీక్ష**

రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం సమీక్ష చేశారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని సీఎం సూచించారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా...రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు.

# హక్కుల రికార్డును అందించే స్వామిత్వ పథకం : జిల్లా కలెక్టర్

పెడన, ఎల్లో సింగం ప్రతినిధి....

గ్రామీణ ప్రాంతంలో సమగ్ర ఆస్తి ధ్రువీకరణ పరిష్కారాన్ని అందించడం స్వమిత్వ పథకం లక్ష్యం అని, జాగ్రత్తలు పాటిస్తూ సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలిసి పెడన మండలం నేలకొండపల్లి, మడక గ్రామాలలో పర్యటించి స్వమిత్వ సర్వే పురోగతిని పరిశీలించారు. తొలుత ఆయన మండలంలో నేలకొండపల్లి గ్రామంలోని పంచాయితీ కార్యాలయంలో స్వమిత్వ సర్వేకు సంబంధించి సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్లు, మ్యాపులను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్వేకు ముందు నేలకొండపల్లి, మడక గ్రామాలలో పర్యటించి స్వమిత్వ సర్వే పురోగతిని పరిశీలించారు. తొలుత ఆయన మండలంలో నేలకొండపల్లి గ్రామంలోని పంచాయితీ కార్యాలయంలో స్వమిత్వ సర్వేకు సంబంధించి సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్లు, మ్యాపులను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్వేకు ముందు గ్రామసభలు నిర్వహించడంతో పాటు సంబంధిత ఇంటి యజమానికి నోటీసుల ద్వారా తెలియజేస్తున్నారా లేదా, సర్వేలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని ఆయన అధికారులు, సిబ్బందిని ఆరా తీశారు. ఈ క్రమంలో మడక గ్రామ సచివాలయమును సందర్శించి సర్వే పురోగతిని పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ఖచ్చితమైన సరిహద్దులతో సర్వే చేపట్టాలని క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ గ్రామ కంతాల్లో ఇళ్లు, ఖాళీ స్థలాలపై ప్రజలకు యాజమాన్య హక్కులు కల్పించడం స్వమిత్వ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. నేలకొండపల్లి గ్రామంలో ఇదివరకే సర్వే నిర్వహించడం జరిగిందని, ఆ సమయంలో క్షేత్రస్థాయిలో తలెత్తిన సమస్యలు, అందుకు అనుసరించిన విధి విధానాలు గురించి సంబంధిత అధికారులు, సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకున్నామనారు. తద్వారా మిగతా గ్రామాలలో జరిగే సర్వేకు అవసరమైన



చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి జే అరుణ, భూ రికార్డులు ల్యాండ్ సర్వే ఏడి జోషిలా, తహసిల్దార్ అనిల్, సర్వేయర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# అర్హులైన వారి పింఛన్ల తొలగింపు ప్రసక్తే లేదు

- ఫించన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వమే పింఛన్లలను ఎందుకు తొలగిస్తుంది?
- పింఛన్ల విషయంలో ప్రతిపక్షాలు చేసే రాద్ధాంతంలో ఏమాత్రం పసలేదు, ఎవరూ నమ్మవద్దు
- సర్టిఫికేట్ల రీవెరిఫికేషన్ కు మళ్లీ అప్పీల్ చేసుకుంటే వెంటనే పున:పరిశీలిస్తాం, అర్హత ఉంటే పునరుద్ధరిస్తాం
- రాష్ట్ర ఎమ్.ఎస్.ఎం.ఈ., సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అమరావతి, ఎల్లో సింగం ప్రతినిధి....

అర్హులైన వారి పింఛన్లను తొలగించే ప్రసక్తే లేదని, ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ చేస్తున్న రాద్ధాంతం, దుష్ప్రచారంలో ఏమాత్రం పసలేదని, ఎవరూ నమ్మవద్దని రాష్ట్ర ఎమ్.ఎస్.ఎం.ఈ., సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ సామాజిక భద్రతా పింఛన్లకు శ్రీకారం చుట్టింది, కాలాను గుణంగా పెంపుదల చేసింది తమ ప్రభుత్వమేనని, అటు వంటప్పుడు ఆ పింఛన్లను తొలగించేందుకు ఎందుకు ప్రయత్నిస్తుందని ఆయన ప్రశ్నించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛను పథకాన్ని తమ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్దితో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్నదని, అందుకై బడ్జెట్ లో దాదాపు రూ.33 వేల కోట్లను కేటాయించడం జరిగిందన్నారు. గత ఏడాది జూలై 1 నుండి ప్రతి మాసం 65.18 లక్షల మందికి రూ.2,700 కోట్లను పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. పింఛను పొందుతున్నవారిలో స్వర్గస్తులు అవుతున్న వారి స్థానంలో భార్యకు వితంతు పింఛనను వెంటనే మంజూరు చేయడం జరుగుచున్నదన్నారు. ఈ విధంగా దాదాపు 1.10 లక్షల స్పౌస్ పింఛన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం 63.71 లక్షల మందికి సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. తమ ప్రభుత్వం ఎటు వంటి పింఛన్లను తొలగించే ప్రయత్నం ఏమాత్రం చేయడం లేదని, అయితే గత ప్రభుత్వ హయంలో ప్రతి ఆరు మాసాలకు ఒక సారి సిక్స్ స్టెప్ వేలిడేషన్ ప్రక్రియ అంటూ దాదాపు 9.56 లక్షల పింఛన్లను రద్దు చేయడం జరిగిందన్నారు. ఆ విధంగా రద్దు చేసిన వాటిలో దాదాపు 1.03 లక్షల దివ్యాంగ పింఛన్లు మరియు 14,177 ఆరోగ్య పింఛన్లు ఉన్నట్లు మంత్రి తెలిపారు.

విభజన వల్ల రాష్ట్రం పలు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సాధారణ పింఛన్లను రూ.3 వేల నుండి 4 వేలకు, దివ్యాంగుల పింఛన్లు రూ.3 వేల నుండి 6 వేలకు, పూర్తిగా వికలాంగులైన వారి పింఛన్లను రూ.5 వేల నుండి రూ.15 వేలకు మరియు దీరకాలిక వ్యాధిగ్రస్తుల పింఛన్లు రూ.5 వేల నుండి 10 వేల వరకు పెంచడం జరిగిందన్నారు.

అయితే ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పింఛను పథకం దుర్వినియోగం అవుతున్నదని, గత ప్రభుత్వ హయాంలో ఎన్నో బోగస్ పింఛన్లను మంజూరు చేయడం జరిగిందని, ప్రత్యేకించి ఆరోగ్య మరియు దివ్యాంగుల కేటగిరీలలో కొంత మంది అనర్హులు పింఛన్లు పొందుతున్నట్లు క్షేత్ర స్థాయి నుండి పలు ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయన్నారు. ప్రత్యేకించి డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ మరియు వై.ఎస్.ఆర్.కడప జిల్లాల కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో తనిఖీల తదుపరి తమ జిల్లాల్లో అనర్హులైన వారు ఆరోగ్య మరియు దివ్యాంగుల కేటగిరీల్లో పింఛన్లు పొందుతున్నట్లు గుర్తించిన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. గత పదిహేను ఏళ్ల నుండి దాదాపు 6.00 లక్షల దివ్యాంగ పింఛన్లను ఇవ్వడం జరుగుచుండగా, కేవలం గత ఐదేళ్లలోనే దాదాపు 2.07 లక్షల మందికి నూతనంగా దివ్యాంగుల పింఛన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. అనర్హులకు బోగస్ సర్టిఫికేట్లు జారీచేసి పెద్ద ఎత్తున దివ్యాంగుల పింఛన్లను దుర్వినియోగం చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ తమ ప్రభుత్వం సర్టిఫకేట్లను రీ-వెరిపై చేయాల్సినదిగా ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. గత తొమ్మిది మాసాల నుండి ఎంతో పారదర్శకంగా ప్రణాళికా బద్ధంగా సర్టిఫికేట్ల వెరిఫికేషన్ జరుగుచున్నదని, రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 125 కేంద్రాల్లో స్లాట్ లను కేటాయించి మరీ సదరం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అనారోగ్యుల విషయంలో వైద్యులే వారి ఇంటికి వెళ్లి వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా దాదాపు 7.95 లక్షల మంది సర్టిఫికేట్లను రీ-వెరిపై చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకూ 5.55 లక్షల మందికి సంబందించి రీ-వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ వెరిఫికేషన్ లో దాదాపు 80 వేల మంది అనర్హులను గుర్తించడం జరిగిందని, అయితే వారి అర్హతను బట్టి మరో కేటగిరీలో అర్హులుగా గుర్తిస్తూ కన్వర్టు చేయడం జరుగుచున్నదన్నారు. ఈ విధంగా 20 వేల మందిని వృద్దాప్య పింఛన్ల కేటగిరీలోకి మార్చడం జరిగిందన్నారు. అదే విధంగా 2016 ముందు జారీ చేసిన తాత్కాలిక సర్టిఫికేట్ల విషయంలో కూడా ఎంతో ఉదారంగా వ్యవహరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కేవలం 40 శాతం పైబడిన అంగవికలులకు కూడా దివ్యాంగ పింఛన్లను కొనసాగించడం జరుగుచున్నదన్నారు. ఈ రీ-వెరిఫికేషన్లలో అనర్హులుగా గుర్తించిన వారందరికీ నోటీసులను కూడా జారీచేయడం జరిగిందని, ఈ తనిఖీల్లో వారిని అర్హులుగా గుర్తిస్తే పింఛనును కొనసాగించడం జరుగుతుందన్నారు. సర్టిఫికేట్ల రీ-వెరిఫికేన్ విషయంలో ఎవరికన్నా అన్యాయం జరిగిందనుకుంటే వెంటనే సంబందిత అధికారులకు అప్పీలు చేసుకున్న వెంటనే వారి అర్హతలను మరో సారి పరిశీలించి అర్హత ఉంటే వెంటనే పింఛనను పునరుద్ధరించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# అష్టలక్ష్మి ఆలయంలో అత్యంత వైభవంగా కోటి కుంకుమార్చన

గుంటూరు :ఎల్లో సింగం ప్రతినిధి....

పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని గుంటూరు అరండల్ పేటలోని అష్టలక్ష్మి ఆలయంలో కోటి కుంకుమార్చనా కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా ముగిసింది. ఆలయ ప్రధాన అర్చకులు మత్రిపాటి ప్రసాదశర్మ సారథ్యంలో నెల రోజుల పాటు శ్రీ అష్టలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వార్లకుజరిగిన ఈ బృహత్ కార్యక్రమంలో దాదాపు మూడు వేల మందికి పైగా మహిళలు పాల్గొన్నారు.అలాగే శ్రావణ మాసంలోని ఐదు శుక్రవారాలు జరిగిన వరలక్ష్మి వ్రతాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిత్యం శ్రీ చక్ర మహా మేరువుకు అభిషేకం, సహస్రనామ అష్టోత్తర కుంకుమ పూజలు, హోమాది కార్యక్రమాలు జరిగాయి. అలాగే ప్రతిరోజు భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. అదే విధంగా ఈ నెల రోజుల్లో వచ్చిన ప్రతి శుక్రవారం అమ్మవారికి స్వర్ణ సహస్రదళ పద్మార్చన నిర్వహించారు.అలాగే మొదటి మంగళవారం రోజుల్లో అమ్మవారికి లక్ష విరజాజులతో అర్చనజరుగగా తరువాత మంగళవారాల్లో వరుసగా 108 కిలోల పసుపు, కుంకుమ, గంధంతో పూజలు భక్తి ప్రపత్తులతో జరిగాయి. అదే విధంగాగోకులాష్టమి





రోజు నిడుముక్కల అష్టలక్ష్మి గో శాలలలోకృష్ణాష్టమి వేడుకలు నేత్ర పర్వంగా నిర్వహించారు.కాగా శనివారం ఉదయం ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి లక్ష గాజులతో అభిషేకం జరుగ నున్నట్లుప్రసాదశర్మ తెలిపారు. అందరూ ఆహ్వానితులేనన్నారు.

# సీసనల్ వ్యాధులపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన. డిప్యూటీ హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ

కలికిరి. ఎల్లో సింగం ప్రతినిధి....

వాతావరణం లో మార్పులు వల్ల వర్షాలు కురవడం వల్ల అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున మండలం లోని మేడి కుర్తి పి. హెచ్. సి. పరిధిలోని కొట్టాల గ్రామం లో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా హాజరైన ప్రజలకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, డి. ఎమ్. హెచ్. ఓ. ఆదేశాల మేరకు కాలాను గుణంగా వ్యాప్తి చెందే డెంగీ, మలేరియా,చికున్ గణ్య అతిసారా,టైఫాయిడ్,కామెర్లు, కళ్ళ కలగ వంటి జబ్బులపై అవగాహన కల్పించి కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు త్రాగునీటిని కాచి చల్లార్చి త్రాగాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి బట్టలు ఎక్కువ సేవు వేసుకోరదని,ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, వీధుల్లో అమ్మే పానీయాలు, ఆహార పదార్థాలను తినరాదని, ముక్యంగా పానీపూరి, గోబీ లాంటివి, జ్వరాలు వస్తే ప్రభుత్వ అస్పత్రులకు రావాలని,మరుగుదొడ్లు ఉపయోగం చేసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, నీటి వనరులను కలుషితం కాకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల ను సందర్శించి విద్యార్థులకు చేతుల శుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. టి. బి. ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పర్యవేక్షకులు సుధాకర్, టీచర్స్ శంకర, అజంతుళ్ళ,సి. హెచ్. ఓ. చందు



ప్రియా, ఏ. ఎన్. ఎమ్.మళ్ళీస్వరి, ఆశాకార్యకర్తలు గంగాదేవి, ఆదిలక్ష్మి, 104సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాడు నేడు పనుల్లో నాణ్యత కొరవడింది

## ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష విజయ్ భాస్కర్...

- సిబ్బంది సమస్యలను తీరుస్తాం
- ఉద్యోగులు విధులకు డుమ్మా కొడితే సహించను...





రంపచోడవరం ఆగస్టు 22(ఎల్లో సింగం ప్రతినిధి) :నాడు నేడు పనులపై ఉన్నతా ధికారుల దృష్టిలో పెట్టి పరిష్కార చర్యలు చేపడతానని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం. శిరీషదేవి విజయ్ భాస్కర్ అన్నారు. అడ్డతీగల, వై. రామవరం మండలాల్లో శుక్రవారం ఆమె ఆకస్మికంగా పర్యటన చేశారు. ఈ సందర్బంగా గతంలో జరిగిన అడ్డతీగల, వై. రామవరం మండలాల్లోని పలు నిర్మాణాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గం వ్యాప్తంగా జరిగిన నాడు నేడు పనుల్లో చాలా చోట్ల నిధులకు నిర్మాణాలకు పొంతన లేదని అన్నారు. చాలా చోట్ల నాడు నేడు పనులు రికార్డులు గతంలో పని చేసిన ఉపాధ్యాయులు అప్పంగించక పోవటం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు ప్రజా ధనం జవాబు దారీతనం లేకుండా ఉపాధ్యాయులు వ్యవహారం చేయటం అత్యంత దారుణమన్నారు. వై. రామవరం మండలం దాలిపాడు ఆశ్రమపాఠశాలలో నాడు నేడు పనిలో అసంపూర్తిగా ఉన్న భవనం పై ఆరా తీయగా సంబంధిత యాజమాన్యం గతంలో పని చేసిన వారికి తెలుస్తుందని తెలుపగా అసహనం వ్యక్తం చేశారు. అలాగే దాలిపాడు తదితర పాఠశాల ల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని, వసతి గదులు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని, త్రాగు నీరు కూడా లేక చాలా ఇబ్బందులు పడుతున్నాని తెలుపగా సానుకూలంగా స్పందించిన ఆమె పరిస్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే అడ్డతీగల బాలికల పాఠశాల,రాయపల్లి ఆశ్రమ బాలుర పాఠశాల, రాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,వేటమామిడి సచివాలయంలో ఆకస్మికంగా పర్యవేక్షణ చేసిన ఆమె విద్యా ప్రమాణాల పెంపుపై పలు సూచనలు చేశారు. సచివాలయం సిబ్బంది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఉద్యోగులు విధులకు డుమ్మా కొడితే సహించేది లేదన్నారు. అనంతరం విద్యార్థుల తో నేరుగా మాట్లాడి ఉపాధ్యాయులు ఇప్పటి వరకూ చెప్పిన పాఠాలపై క్షుణ్ణముగా అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థుల ఎలాంటి ఇబ్బంది ఉన్నా నేరుగా తనకు సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం ఇప్పటి దాకా ఇవ్వని కాస్మోటిక్ సరుకులు కూడా కూటమి ప్రభుత్వం ఇస్తుందని తెలియజేసారు. కార్యక్రమంలో కూటమి నాయకులు విండెల సుబ్బారావు, పల్లాల మంగిరెడ్డి, జె సత్తిబాబు, %వావీజ% చైర్మన్ అత్తం త్రిమూర్తులు, ప్రధానోపాధ్యాయులు దూడ శాంతిమతి, యాట్ల వెంకటేశ్వర్లు, మల్లమ్మ దేవి, ఉపాధ్యాయులు కె. మంగయమ్మ, కె నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సంతగవిరమ్మపేట గ్రామ సచివాలయం ను సందర్శించిన ఎమ్మెల్సీ ఇందుకూరి



శృంగవరపుకోట, గౌరంపేట

శృంగవరపుకోట మండలం లో సంతగవిరమ్మపేట గ్రామ సచివాలయం ను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు సందర్శించారు. %మీాజ% రఘు రాజు రాక తో ప్రజలు సచివాలయం వద్ద చేరి తమ తమ సమస్యలును ప్రజలు చెప్పుకున్నారు. ఇల్లు బిల్లులు పడలేదు అని చెప్పగా,సంబంధిత అధికారుల తో మాట్లాడి సమస్య ను పరిష్కరించమని చెప్పారు.ప్రజలు హెల్త్ సెంటర్ నుండి సేవలు సరిగా అందటం లేదు అని రఘు రాజు తో చెప్పారు.సచివాలయం లో %మీానూ% ఎవరికి అందుబాటు లో ఉండటం లేదు ఎవరు అడిగినా నిర్లక్ష్యం గా సమాధానాలు ఇవ్వడం జరుగుతుంది అని ప్రజల కనీస అవసరాలు ఆయన బీపీ మరియు షుగర్ టెస్ట్ లు చేయడానికి కూడా అందుబాటు లో ఉండటం లేదు అని రఘు రాజు తో అన్నారు . విధుల్లో నిరక్ష్యం వహిస్తున్న %మీానూ% గురించి పై అధికారుల తో మాట్లాడి , విధులు సక్రమంగా నిర్వహించేలా చూడాలి అని చెప్పారు. ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందుబాటు లో ఉండాలి అని అన్నారు. రైతుల కి ఎరువులు అందటము లేదని , ఇలా అయితే వ్యవసాయాలు నష్టపోతున్నాయని రఘు రాజు ముందు గగ్గోలు పెట్టారు. %చీ=జు+టా% పనులు లు అన్ని నాయకు ల మధ్య సఖ్యత కుదరక పోవడం తో ఎక్కడిక్కడే నిలిచిపోయాయి అని ప్రజలు తెలియచేశారు.రైతు సేవ కేంద్రాలు, వెల్నెస్ సెంటర్ ల నిర్మాణాలు పూర్తి కాలేదని ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు చెప్పగా అక్కడకి వెళ్ళి పరిశీలించి, త్వరలో నే పూర్తి చేసే విధం గా చర్యలు తీసుకుంటాను అని రైతుల కి ఎరువులు అందటము లేదని , ఇలా అయితే వ్యవసాయాలు నష్టపోతున్నాయని రఘు రాజు ముందు గగ్గోలు పెట్టారు. %చీ=జు+టా% పనులు లు అన్ని నాయకు ల మధ్య సఖ్యత కుదరక పోవడం తో ఎక్కడిక్కడే నిలిచిపోయాయి అని ప్రజలు తెలియచేశారు.రైతు సేవ కేంద్రాలు, వెల్నెస్ సెంటర్ ల నిర్మాణాలు పూర్తి కాలేదని ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు చెప్పగా అక్కడకి వెళ్ళి పరిశీలించి, త్వరలో నే పూర్తి చేసే విధం గా చర్యలు తీసుకుంటాను అని అన్నారు.నూతనం గా వచ్చిన సచివాలయం సిబ్బంది తో మాట్లాడుతూ ,సిబ్బంది అందరూ అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ప్రతీ కుటుంబముకు సిబ్బంది అందుబాటు లో ఉండాలి అని అన్నారు. ప్రతీ ప్రభుత్వం పథకం అందరికీ చేరేలా సిబ్బంది పని చేయాలి అని అన్నారు. పింఛన్ లు రద్దు అయిన వారికి, తగు పత్రాలు సమర్పించి పై అధికారుల కి ప్రభుత్వం పథకం అందరికీ చేరేలా సిబ్బంది పని చేయాలి అని అన్నారు. పింఛన్ లు రద్దు అయిన వారికి, తగు పత్రాలు సమర్పించి పై అధికారుల కి ఫించన్ కొరకు సిఫార్సు చేయాలి అన్నారు. సిబ్బంది అందరూ సేవాగుణం తో అంకిత భావం తో పని చేయాలి అని అన్నారు.

## ముదినేపల్లి మండలాన్ని కృష్ణాజిల్లా లో విలీనం చెయ్యాలని కోరిన అంబుల వైష్ణవి

ముదినేపలిఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి::: ముదినేపల్లి మండలాన్ని కృష్ణాజిల్లా లో విలీనం చెయ్యాలని కోరిన అంబుల వైష్ణవి,డాక్టర్ మనోజ్ కృష్ణాజిల్లాకి పట్టుకొమ్మాలా వున్న ముదినేపల్లి మండలాన్నిగత ప్రభుత్వం రాష్ట్ర విభజనల నూతనంగా ఏర్పాటుచేయబడిన ఏలూరు జిల్లాలో విలీనం చేశారని నాటినుండి కృష్ణాజిల్లాకి దగ్గరగాను,ఏలూరు జిల్లాకి దూరంగాను వున్నందున, ప్రజలుకి అధికారులతో అవసరం వచ్చిన్నా ముదినేపల్లి మండల ప్రజలు ఏలూరు వెళ్లటానికి రహదారుల మార్గము దూరమై చాలా ఇబ్బందులతో కూడుకొని ప్రజలు,,అనేక ఇబ్బందులు పడుతున్నారని,ముఖ్యంగా రైతులు,ఆక్వా రైతులకి సంభందించిన నీటి సమస్యలను ఎదుర్కొంటున్నారని,ప్రజలకు త్రాగునీటి సమస్యలు వలన అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని,కృష్ణా నది జలాల మపుళ్ళింపులోకూడా నది జలాలు అందక, గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పనులు చేయకపోవటం చేతనూ నీటి కొరత ఉందని,అధికారిక పనులకోసం ప్రజలకు మచిలీపట్నంలోగల జిల్లా అధికార కార్యాలయాలు కి వెళ్ళటానికి రహదారి మార్గం అనుకూలమైనదని,యవత చదుకొనేందుకు విద్యాలయాలు దగ్గరగా ఉన్నాయనియూ, విద్యార్థిని, విద్యార్థుల తల్లి,తండ్రులు కూడా కోరుతున్నారని, నాదృష్టికి వచ్చినందున ప్రజలకు మేలు జరుగుతుందని భావించి తమరి వద్దకు వచ్చి వినతి పత్రం ద్వారా విన్నావిస్తున్నామని త్వరితగతిన ముదినేపల్లి మండలాన్ని



మరళా కృష్ణాజిల్లాలొ కలపటానికి ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకోవాలని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి,డాక్టర్ మనోజ్ లు మంత్రి నారాయణకి వివరించామని మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారని, ఈవిషయాన్ని సీ.ఏం.చంద్రబాబు నాయుడికి కూడా వినతిపత్రాన్ని ఇస్తున్నానని సీ.ఏం. చంద్రబాబుని కూడా కొరి త్వరితముగా ముదినేపల్లిని కృష్ణాజిల్లాలో విలీనం చేయించటానికి కృషి చేస్తున్నామని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి,డాక్టర్ మనోజ్ లు మీడియద్వారా తెలియచేసారు

## ప్రజల ఆంక్షలను విలువలను ప్రతిభింబించేవి జానపద కళలే...

### కారుణ్య ఫౌండేషన్ సంస్థ చైర్మన్ జె సి రాజు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి : జానపద కళలే ప్రజల ఆశలను,ఆకాంక్షలను, విలువలను ప్రతిభింబిస్తాయని కారుణ్య సంస్థ చైర్మన్ జె సి రాజు అన్నారు.జానపద కళల దినోత్సవం సందర్భంగా కారుణ్య కార్యాలయం లో బొబ్బిలి పరిసర ప్రాంతాల్లో వివిధ జాన పద కళలలో పెరిన్నిక కన్న బొంతలకోటి శంకరరావు (తూర్పు భాగవతం) కరుణకుమార్(కోలాటం ) ఆర్నిపల్లి రామ్ ప్రసాద్ (రెలా రెలా)బి.సత్యం (బిందెల డాన్స్) కృష్ణ (పందిరి పాట)డి.ఎల్లయ్య(చెక్క భజన) కళాకారులను జె సి రాజు,కారుణ్య సభ్యులు శుక్రవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించారు.ఈ సంద ర్భంగా జె సి రాజు మాట్లాడుతూ జానపద కలలు విజ్ఞానం,వినోదం, వికాసాన్ని అందిస్తాయ ని ,అవి ప్రజాల నుండి ప్రజలకు వారసత్వంగా వస్తాయని అన్నారు.ఒక సమాజం యొక్క సంస్కృతి, సంప్రదా యాలను, ఆచారాలను ప్రతిభింబిస్తాయని తెలి పారు.ఈ కార్యక్రమంలో కారుణ్య ప్రతినిధి పి వి ఏ మెర్సీ బాయ్, కారు ణ్య కార్యదర్శి ప్రవీణ్




కుమార్,రోటరీ కార్యద ర్శి శివకాంత్ సభ్యులు అర్ ఎన్ రాజు, చిన్నారావు, చందు.అశోక్ తదిత రులు పాల్గొన్నారు.

# “బనకచర్ల”తో ఏపీకి సాగు... తాగునీరు అందుతుంది

- పరిశ్రమలకు కూడా ప్రాజెక్ట్ ఉపయోగపడుతుంది
- కొందరు కావాలనే బనకచర్లపై దుష్ప్రచారం చేస్తున్నారు
- తెలుగు రాష్ట్రాలు బాగుండాలనేది మంత్రి నారా లోకేష్ ఆలోచన
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్





రాజమహేంద్రవరం :ఎల్లో సింగం

బనకచర్ల ప్రాజెక్టుతో రాష్ట్రానికి సాగునీరు... తాగునీరు అందుతుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల గోదావరి నీటి ప్రవాహం ఉదృతంగా ఉండడంతో కూటమి నాయకులతో కలిసి శుక్రవారం ఉదయం ఆయన పుష్కరాల రేవు వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. గోదావరి నీటి మట్టం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు గోదావరిలోకి వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ, ఇరిగేషన్ అధికారులకు సూచించారు. బారికేడ్లు కట్టాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ నుండి వచ్చి వృధాగా సముద్రంలో కలిసిపోయే లక్షలాది క్యూసెక్కుల నీటిని ఏపీలో బనకచర్ల ప్రాజెక్టుతో వినియోగించు కోవాలని యువ మంత్రి నారా లోకేష్ ఆలోచన అని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు బనకచర్ల ప్రాజెక్టుతో వినియోగించు కోవాలని యువ మంత్రి నారా లోకేష్ ఆలోచన అని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఏపీకి సాగునీరు, తాగునీరు అంది...పరిశ్రమలకూ ఉపయోగపడు తుందన్నారు. తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణలో రాజకీయ కారణాలతో ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నారని, రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలనేది యువ మంత్రి నారా లోకేష్ కోరిక అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ అవసరాలకు సరిపోయి దిగువకు నీరు రాకపోతే బనకచర్ల ఖాళీగా ఉంటుందని, అందుకే ఏపీలో చేపట్టనున్న బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకించవద్దని నారా లోకేష్ కోరుతున్నారని తెలిపారు. తెలంగాణ నుండి వచ్చే లక్షలాది క్యూసెక్కుల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతున్నప్పుడు దిగువ ఏపీలో కట్టే బనకచర్ల ప్రాజెక్టు పట్ల అభ్యంతరాలు ఎందుకని ప్రశ్నించారు. అదే విషయాన్ని మంత్రి నారా లోకేష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియచేస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వివరించారు. కూటమి నాయకులు కాశీ నవీన్ కుమార్, వై శ్రీను, యిన్నమూరి దీపు, మాటూరి రంగారావు, శెట్టి జగదీష్, నల్లం శ్రీను, నిమ్మలపూడి గోవింద్, బుడ్డిగ రవి, సప్పా వెంకట రమణ, నల్లం ఆనంద్, వెంకన్న, కొమ్మ రమేష్, ముద్రగడ జయరామ్, విశ్వనాథ రాజు, కురగంటి త్రినాధ్, జి శ్రీనివాస్, నగర పాలక సంస్థ, ఇరిగేషన్ అధికారులు ఆయన వెంట ఉన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను

### ఆకస్మికంగా తనిఖీలు చేసిన డోన్ ఎమ్మెల్యే కోట్ల





ఉమ్మడి కర్నూలు జిల్లాప్యాపిలి ఆగస్టు 22 ఎల్లో సింగం

ప్యాపిలి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను ఆకస్మికంగా పరిశీలించిన గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు, మరియు విద్యార్థుల కోసం ప్రత్యేక హెల్త్ క్యాంపు ని ఏర్పాటు చేయమని డాక్టర్స్ ని ఆదేశించారు, విద్యార్థులకు బెడ్స్ ను పంపిణీ చేశారు.ఆహారం వండుతున్న విధానం, శుభ్రత, విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం యొక్క రుచి మరియు నాణ్యతపై ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకష్ రెడ్డి ప్రత్యక్షంగా ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.భోజనం నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా, విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించేందుకు అధికారులను, సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో

### డాక్టర్లు లేక రోగులు అవస్థలు

ఉమ్మడి కర్నూలు జిల్లా డోన్ ఆగస్ట్ 22 ఎల్లో సింగం

100 పడకల ఆసుపత్రిలో డ్యూటీ లో డాక్టర్ ఒకరు మాత్రమే ఉంటారన్న సుపరిటెండెంట్ రోగులను ప్రైవేట్ ఆసుపత్రికి పంపుతున్న ఆసుపత్రి వైద్య సిబ్బంది అత్యవసర రోగులకు చుక్కలు చూపిస్తున్న వైద్యులు తీవ్ర గాయాలతో ఉన్న బాలికను తీసుకెళ్లేందుకు ,108 అవసరం లేదన్న 108 సిబ్బంది ఎందుకు అత్యవసరం కాదంటూ 108 సిబ్బందిని నిలదీసిన బాలిక బంధువులు క్యూర్ అయ్యే రోగులను సైతం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న వైద్యులు ప్రైవేట్ ఆసుపత్రులను, ప్రభుత్వ డాక్టర్లు ప్రోత్సహిస్తున్నారంటూ డోన్ ప్రజల ఆవేదన డోన్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ పై అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు

# కడవకొల్లు జన్మదిన సందర్భంగా సరుకులు వితరణ





మచిలీపట్నం: ఆగస్టు :22బీ ఎల్లో సింగం న్యూస్ :

ప్రజా నాయకులు అందరి మంచి కోరుకునే నేత మాజీ దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ సీనియర్ నాయకులు కడవకొల్లు నరసింహారావు జన్మదిన సందర్భంగా ఈరోజు మచిలీపట్నంలోని సావియో బాలికల గృహానికి 1 నెల ఆహార పదార్థాలు అందించిన పెద్దలు నరసింహారావు కి మా బాలికల హాస్టల్ తరఫున ధన్యవాదములు...మాజీ దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ సీనియర్ నాయకులు కడవకొల్లు నరసింహారావు జన్మదిన సందర్భంగా ఈరోజు మచిలీపట్నంలోని సావియో బాలికల గృహానికి 1 నెల ఆహార పదార్థాలు అందించిన పెద్దలు నరసింహారావు కి మా బాలికల హాస్టల్ తరఫున ధన్యవాదములు...

# జీడి మామిడిలో శాస్త్రీయ పరిజ్ఞానంతో ఎక్కువ దిగుబడిని పొందవచ్చు

### డాక్టర్ ఫణి కుమార్,ఉప సర్పంచ్ కారం సురేష్ బాబు





రంపచోడవరం ఆగస్టు 22 (ఎల్లో సింగం ప్రతినిధి):

అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ రంపచోడవరం మండలం పోక్స్ పేట పంచాయతీ కె. ఎర్రంపాలెం, దేవరాతి గూడెం గ్రామాలలో జీడి మామిడి తోటలు డాక్టర్ ఫణి కుమార్ రైతులు సందర్శించడం జరిగింది. రైతులు లాభసాటిగా చేకూరాలంటే తోటల సంరక్షణ చీడపీడల నివారణ ముందు జాగ్రత్తలు పాటించాలని కాండం తొలిచే పురుగు, టీ దోమ, తామర పురుగు రాకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని యూరియా, సూపర్, వేప పిండి, సుడోమనాస్, పెంట అధికారుల సూచనల అనుగుణంగా వాడాలని కొమ్మలు కత్తిరింపు వలన అధిక పిలకలు వచ్చి కొత్త చిగురు వేసే అవకాశం ఉంటుందని ఇది మంచి సమయమని బూజు తెగులు డిసెంబర్ సమయాల్లో రావచ్చా అని తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ ఫణి కుమార్ తెలియజేశారు. శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అందించి రైతులకు లాభసాటి చేకూర్చాలని ముఖ్య ఉద్దేశమని ఉద్యాన పరిశోధన సంస్థానం పందిరి మామిడి లో సంబంధిత శాస్త్రవేత్తలు అందరూ అందుబాటులో ఉంటారని కారం సురేష్ బాబు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పండా లక్ష్మీ నాగు, ఆర్టికల్చర్ అసిస్టెంట్, సారపు జోగి దొర, కారం రాజగోపాల్, స్వచ్ఛంద సేవ సంస్థ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో ఎన్.ఎస్.పి కాల్వ పూడికతీత పనులకు శంకుస్థాపన..

- కెవిఆర్ కాలేజ్ నుండి ఎన్ హెచ్ - 65 వరకూ సిల్ట్ తొలగింపు
- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతుల మీదుగా ప్రారంభం
- వరదల నివారణకు, నీటి పారుదలకు ఊపిరిగాపూడికతీత
- పట్టణ డ్రైనేజీ మెరుగుదలకే ఈ ప్రాజెక్టు ప్రజలు, నేతలు, అధికారులు కలిసి కార్యక్రమంలో భాగస్వామ్యం

నందిగామ ఎల్లో సింగం

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ పట్టణంలోని కెవిఆర్ కాలేజ్ కాల్వకట్ట వద్ద నుంచి నేషనల్ హైవే 65 వరకు గల ఎన్.ఎస్.పి (నిర్దిష్ట సిల్ట్) కాల్వ పూడికతీత పనులను ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, డిసి చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, కూటమి నేతలు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రారంభోత్సవంలో తంగిరాల సౌమ్య కొబ్బరికాయ కొట్టి, కాల్వ పూడికతీత పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..‘ ‘నందిగామ పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. %చీ్రా% కాల్వలో పూడికతీత పనులు పూర్తయితే, వర్షాకాలంలో నీటి పారుదల సమస్యలు తీరి, పట్టణంలో వరదలు నివారించబడతాయి. ఈ పనులు స్థానిక ప్రజల జీవన నాణ్యతను మెరుగు పరచడంలో జీవన నాణ్యతను మెరుగు పరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి,” అని అన్నారు. ఈ ప్రాజెక్టు కింద, కెవిఆర్ కాలేజ్ కాల్వకట్ట నుంచి నేషనల్ హైవే 65 వరకు గల కాల్వలో సిల్ట్ మరియు ఇతర అవాంఛనీయ పదార్థాలను తొలగించి, నీటి ప్రవాహాన్ని సుగమం చేయడం జరుగుతుంది. ఈ పనులు పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, వర్షపు నీటి నిర్వహణను మెరుగు పరుస్తాయని అధికారులు తెలిపారు.



## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

### ఘనంగా ప్రారంభమైన. స్కిల్ వేద సైబర్ సెక్యూరిటీ వర్క్ షాప్.



తిరుపతి ఆగస్టు 22/ఎల్లో సింగం

తిరుపతిలోని స్కిల్‌వేద కార్యాలయంలో రెండు రోజుల జాతీయ స్థాయి సైబర్ సెక్యూరిటీ %ఒ% ఎథికల్ హ్యాకింగ్ వర్క్‌షాప్ నేడు అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్‌ను టూడా చైర్మన్ మరియు టీటీడీ బోర్డు సభ్యుడు డాలర్స్ దివాకర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.
ఈ వర్క్‌షాప్‌ను బహుళజాతి కంపెనీ ప్రికస్ గ్రూప్ ఆధ్వర్యంలోని స్కిల్‌వేద మరియు నిజారూప ఫిన్‌టెక్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. తిరుపతిలోని వివిధ డిగ్రీ మరియు ఇంజినీరింగ్ కళాశాలల నుండి వంద మందికి పైగా విద్యార్థులు ఇందులో పాల్గొని విశేష స్పందన తెలిపారు.ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతిలో ఇలాంటి ప్రతిష్టాత్మక సైబర్ సెక్యూరిటీ వర్క్‌షాప్ నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. నేటి రోజుల్లో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో యువత ఈ వేదిక ద్వారా పొందే జ్ఞానాన్ని సమాజానికి మేలు చేసే దిశగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. టెక్నాలజీ ఎల్లప్పుడూ సానుకూల దిశలోనే ఉపయోగించబడాలని హితవు పలికారు. ఈ వర్క్‌షాప్‌ను తిరుపతిలోకి తీసుకువచ్చినందుకు ప్రమీల్ అర్జున్ బృందం మరియు స్కిల్‌వేద చేసిన కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారుశ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతిలో ఇలాంటి ప్రతిష్టాత్మక సైబర్ సెక్యూరిటీ వర్క్‌షాప్ నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. నేటి రోజుల్లో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో యువత ఈ వేదిక ద్వారా పొందే జ్ఞానాన్ని సమాజానికి మేలు చేసే దిశగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. టెక్నాలజీ ఎల్లప్పుడూ సానుకూల దిశలోనే ఉపయోగించబడాలని హితవు పలికారు. ఈ వర్క్‌షాప్‌ను తిరుపతిలోకి తీసుకువచ్చినందుకు ప్రమీల్ అర్జున్ బృందం మరియు స్కిల్‌వేద చేసిన కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో నిజారూప ఫిన్‌టెక్ ప్రతినిధి ఆదం ప్రసాద్ రెడ్డి కూడా పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. అలాగే ప్రికస్ గ్రూప్ నుండి రాధే శ్యం సందీప్ అవుటపల్లి, ధనుష్ కుమార్, అవినాష్, కృష్ణ తేజ,అభినయ్ రెడ్డి కూడా హాజరై కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చారు.నిర్వాహకుల తరఫున మాట్లాడుతూ ప్రమీల్ అర్జున్, స్కిల్‌వేద కార్యాలయంలో ఇంత భారీ స్థాయిలో వర్క్‌షాప్ నిర్వహించడం గర్వకారణమని, దివాకర్ రెడ్డి ప్రోత్సాహం మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలిపారు. విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై ప్రాక్టికల్ అవగాహన కల్పించడం, భవిష్యత్తులో వారికి మంచి కెరీర్ అవకాశాలు కల్పించడం తమ ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు.వర్క్‌షాప్‌లో ఎథికల్ హ్యాకింగ్ బేసిక్స్, మొబైల్ %ఒ% వెబ్ వర్క్‌షాప్‌లో ఎథికల్ హ్యాకింగ్ బేసిక్స్, మొబైల్ %ఒ% వెబ్ అప్లికేషన్ సెక్యూరిటీ, వై-ఫై హ్యాకింగ్, రియల్ టైమ్ థ్రెట్ అనాలిసిస్, సైబర్ లాస్ వంటి అంశాలపై నిపుణులు ప్రత్యక్ష ప్రదర్శనలు ఇస్తున్నారు. పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్లు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు మరియు కెరీర్ మార్గదర్శనం అందించబడనుంది. ఈ వర్క్‌షాప్ రేపటితో ముగియనుంది.

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా లక్ష్యం

### డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి





ఉమ్మడి కర్నూలు జిల్లా ప్యాపిలి ఆగస్టు 22 ఎల్లో సింగం

ప్యాపిలి పట్టణం లో ఈరోజు ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా ప్యాపిలి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా, ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకష్ రెడ్డి కి వివరించారు.ఎమ్మెల్యే ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా ఎరువులు పంపిణీ చేసిన

### సర్పంచులు, ఎంపీటీసీ, కూటమి నాయకులు





దేవీపట్నం ఆగస్టు 22(ఎల్లో సింగం ప్రతినిధి):

అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీపట్నం మండలం,శరభవరం గ్రామపంచాయతీలోని రైతు సేవా కేంద్రం నందు రైతులకు యూరియా ఎరువుల బస్తాలు సర్పంచ్ కొమరం లక్ష్మీదేవి,సర్పంచ్ తుర్రం రమాదేవి ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర, మండల వ్యవసాయ శాఖ అధికారిని మరియు కూటమి నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దేవీపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారిని సత్య దేవి మాట్లాడుతూ... అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎక్కువగా పకృతి వ్యవసాయం పై ఆధారపడి సేంద్రియ ఎరువులు వాడి సంప్రదాయ పంటలు పండించాలనే ముఖ్య ఉద్దేశంతో ఫెర్టిలైజర్స్ ఎరువులు వాడకం రైతులు వ్యవసాయ పంటలకు తగ్గించాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ సంవత్సరం శరభవరం రైతు సేవ కేంద్రానికి 267 ఫెర్టిలైజర్స్ యూరియా ఎరువులు బస్తాలు వచ్చాయన్నారు.ఈ ఫెర్టిలైజర్స్ యూరియా బస్తాలు శరభవరం మరియు దేవారం గ్రామపంచాయతీల రైతులతోపాటు ఈ రెండు పంచాయతీలలో వీలినమైన ముంపు గ్రామాలలో భూములు ఉండి వరి పంట పండించే ఒక్కో రైతుకి ఒక యూరియా బస్తా రూ,,267 రూపాయలకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు.రైతులందరూ తప్పనిసరిగా భూమి యొక్క 1బి జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నెంబరు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మెంబర్ జొన్నల నాని,కొమరం శ్రీనివాసు దొర,ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,మాజీ సర్పంచ్ తుర్రం పెంటన్నదొర,మాజీ ఎంపిటిసి మడకం శ్రీనివాసు దొర,టిడిపి మండల మాజీ ప్రసార కార్యదర్శి జొన్నల శ్రీనివాసు,పెసా ఉపాధ్యక్షులు కొమరం నాగు,కుంజం తాతాజీ,చవలం విద్యాసాగర్,అడబాల వీరభద్రరావు,సోదే పెద్ద,రైతులు మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ కె.హేమలత మొదలైన వారు పాల్గొన్నారు.

# పెన్షన్ తొలగింపు పై లబ్దిదారులెవరూ ఆందోళన చెందవద్దు

## అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా పెన్షన్ మంజూరు చేస్తాం

- నియోజవర్గంలో అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేస్తా.
- అర్హులై ఉండి వారి పెన్షను పెన్షన్లను తొలగించి ఉంటే స్థానిక ఎంపిడిఓ వద్ద అప్లై చేసుకోవాలని సూచించిన పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి
- రీ వెరిఫికేషన్ లో సాంకేతిక కారణాలవల్ల అధికారులు తొలగించిన అర్హుల పెన్షన్లు యధావిధిగా కొనసాగించేలా చర్యలు
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి

పుట్టపర్తి : (ఎల్లో సింగం ప్రతినిధి):

అర్హత కలిగిన ఏ లబ్ధిదారునికి పెన్షన్ ఆగిపోదని ప్రతి ఒక్క లబ్ధిదారునికి కూటమిప్రభుత్వం పెన్షన్ అందజేస్తుందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హామీ ఇచ్చారు. ప్రభుత్వ అధికారుల రీ వెరిఫికేషన్ లో కొంతమంది లబ్ధిదారుల పింఛన్ రద్దు అయినట్లు ఆందోళన చెందుతున్న విషయాన్ని స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. సదరం మెడికల్ క్యాంపు రీ వెరిఫికేషన్ లో పుట్టపర్తి నియోజకవర్గంలో సుమారు 1210 పెన్షన్లు రద్దు అయినట్లు అధికారులు ప్రకటించారు. అయితే ఇందులో అర్హులైనా లబ్ధిదారులకు ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూడాలని అందరికీ ప్రతినెల పెన్షన్ తప్పకుండా అందజేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో అర్హుల పెన్షన్లు రద్దు అయినట్లు ప్రజల నుంచి ఫిర్యాదు రాకూడదని అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వ హయంలో ఎక్కువ మంది ఫేక్ మెడికల్ సర్టిఫికెట్లతో చాలా మంది ఎక్కువ పెన్షన్లు పొందుతున్నారని ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం పై ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వ అధికారులతో పెన్షన్ల పై ఈ రీ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అయితే ఈ వెరిఫికేషన్ లో అధికారుల కొన్ని లోపాల వల్ల అర్హులకు కొంత అన్యాయం జరిగివుండవచ్చునని విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం వెంటనే విచారణ చేసి అర్హులైన లబ్ధిదారులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సూచించినట్లు తెలిపారు. రద్దు అయిన పెన్షన్ల లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులు ఇచ్చిన నోటీసులు కూడా వెనక్కు తీసుకోవాలని లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులు ఇచ్చిన నోటీసులు కూడా వెనక్కు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇందులో దివ్యాంగులు మరియు ఇతరుల పెన్షన్ సాంకేతిక కారణాల వల్ల అధికారులు తొలగించి ఉంటే తప్పకుండా ఆ పెన్షన్లు మంజూరు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం అధికారులకు సూచించినట్లు వెల్లడించారు. అర్హులైన వారి పెన్షన్ ను అధికారులు రీ వెరిఫికేషన్ లో తొలగించి ఉంటే అలాంటి గ్రామీణ ప్రాంతంలోని లబ్ధిదారులు వెంటనే స్థానిక ఎంపీడీవో వద్దకు వెళ్లి తిరిగి అప్లై చేసుకోవచ్చునని అని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అలాగే పుట్టపర్తి మున్సిపాలిటీకి చెందిన వారు అయితే పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలో అర్హులై ఉండి పెన్షన్లు తొలగించి ఉంటే అలాంటి వారిని వెంటనే గుర్తించి సంబంధిత ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకుంటే వెంటనే వారికి పెన్షన్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి తెలిపారు. అధికారుల రీ వెరిఫికేషన్ లో పెన్షన్ల తొలగింపు విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,మంత్రి నారా లోకేష్ స్పందించి అర్హులకు అన్యాయం జరగకుండా వచ్చే



నెలలో పెన్షన్ మంజూరు అయ్యేలా చూస్తామని సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అర్హులైన లబ్ధిదారులకు తప్పకుండా పెన్షన్లు మంజూరు చేస్తామని ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బాధిత పెన్షన్ లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు.

## కుళ్ళయప్ప కుటుంబానికి అండగా నిలిచిన డోన్ ఎమ్మెల్యే కోట్ల





ఉమ్మడి కర్నూలు జిల్లా ప్యాపిలి ఆగస్టు 22 ఎల్లో సింగం

ప్యాపిలి పట్టణంలో నివసించే కుళ్ళయప్ప రోడ్ ప్రమాదంలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై, ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున ఆర్థిక సాయం అందింది. డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పార్టీ సభ్యత్వంగా తీసుకున్న రూ.100 భీమా పథకం ద్వారా లభించిన రూ.5 లక్షల ఇన్సూరెన్స్ కవరేజ్ పత్రాన్ని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ,ఈ సాయం మీ కుటుంబానికి ఆర్థికంగా కొంత ఊరటనిచ్చి, ధైర్యంగా జీవితం కొనసాగించేందుకు ఉపయుక్తపడుతుంది అని తెలిపారు. పార్టీ తమ కార్యకర్తల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తుందని పేర్కొంటూ, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా నిలుస్తుంది అని ఎమ్మెల్యే కోట్ల ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా నిలుస్తుంది అని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకష్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ సహాయం టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా అందించబడింది, ఇది పార్టీ కార్యకర్తల భద్రత కోసం తీసుకున్న ఓ మానవీయ చర్య అని ఎమ్మెల్యే తెలిపారు.

## పేకాట ఆడుతున్న ఐదు మంది అరెస్ట్



తర్లుపాడు (ఎల్లో సింగం ప్రతినిధి):

ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలంలోని బుడ్డపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న ఐదు మందిని శుక్రవారం స్థానిక ఎస్సై బ్రహ్మానాయుడు అదుపులోకి తీసుకున్నారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుంచి రూ.3,250 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. పేకాట ఆడుతున్న వారిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేశామని పేకాట ఆడటం చట్టరీత్య నేరమని ఎస్సై బ్రహ్మానాయుడు ప్రజలను హెచ్చరించారు.

## అనాధ పిల్లల అభివృద్ధికి కృషి చేస్తా...

### ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష విజయ్ భాస్కర్






రంపచోడవరం ఆగస్టు 22(ఎల్లో సింగం ప్రతినిధి):

అనాధపిల్లల విద్యాభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం. శిరీషదేవి విజయ్ భాస్కర్ అన్నారు. మండలంలో రాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆమె పర్యవేక్షణ చేశారు. ఈ సందర్బంగా అక్కడ విద్యార్థుల కు అందుతున్న బోధన కోసం అడిగి తెలుసు కున్నారు. నాణ్యమైన బోధన విద్యార్థులకు సులభంగా అర్ధం అయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం అదే పాఠశాలలో చదువుతున్న రావులపాడు గ్రామానికి చెందిన ఇద్దరు గిరిజన విద్యార్థుల కోసం వివరాలు అడగ్గా వారికి తలితండ్రులు లేరని కనీసం మంచిగృహాలు కూడా లేవని తెలియజేయగా చలించిన ఆమె వారి విద్యాభ్యాసం కోసం మరియు వారికి పక్కా గృహాల కోసం కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తనను కలవాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అన్నం గాంధీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరకు నిధులు సాధించిన ఏమ్మెల్యే జ్యోతుల నెహ్రూకీ అభినందనలు కృతజ్ఞతలు

### పాటంశెట్టి సూర్యచంద్ర ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి



రంపచోడవరం ఆగస్టు 22 (ఎల్లో సింగం ప్రతినిధి):

పైపులైను లీకేజ్, మోటార్ల రిపేర్లు మొదలగు ఎన్నో సమస్యలతో 2023 సంవత్సరంలో సుమారు 30 వేల ఎకరాలలో పంటలు పూర్తిగా ఎండిపోయి రైతన్నలకు తీవ్ర నష్టం జరగడం నేటికీ మరపురాని సంఘటన. శిధిలావస్థలో ఉన్న తాళ్లూరు పుష్కర ఎత్తిపోతల పథకం పునఃర్నిర్మాణానికి నిన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో 52 కోట్లు నిధులు మంజూరు చేసినటువంటి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, నీటిపారుదల శాఖామాత్యులు శ్రీ నిమ్మల రామానాయుడు కి,శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూకి తాళ్లూరు పుష్కర ఆయకట్టు రైతుల పక్షాన పాటంశెట్టి సూర్యచంద్ర హృదయపూర్వక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.